PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licenced to post without prepayment — హైదరాబాదు — శుక్రవారం — 24-6-83 — సంపుటం: 70 — సంచిక: 82 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
3 మాసములకు	19-50	21-45
6 మాసములకు	39-00	42-90
1 సంవత్సరం	78-00	85-80

ఆంధ్రపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
1 మాసం	15-40	17-30
3 మాసములు	46-20	51-90
6 మాసములు	92-40	103-80
1 సంవత్సరం	184-80	207-60



వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన: కలెక్టర్లకు ఎన్. టి. ఆర్. పిలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూన్ 23:

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు తీసికోవలసిన అవసరమైన చర్యలు ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఎగుమతులు సాధించుకొనే దిశగా అభివృద్ధిని అంచరిస్తున్నదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు, వచ్చినట్లు తమ రాష్ట్రాన్ని పరిశ్రమల స్థాపనలో పరిశ్రమలకు ముందుకు రావాలని విజ్ఞప్తిచేశారు.

నల్గొండజిల్లాలో భువనగిరి సమీపంలోని గూడూరు గ్రామం వద్ద దు 5 కోట్ల వ్యయంతో నిర్మించబడిన ఆంధ్ర సిమెంట్స్ ప్రొడక్ట్స్ కర్మాగారానికి గురువారం శ్రీ రామారావు భూమిపూజచేసి కర్మాగార నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, భాగ్యవంతులు తమవద్దల వనరులను జేబుల్లో ఉంచుకోకుండా ప్రజాభ్యుదయానికి ఉపయోగించడం వారి ధర్మం, బాధ్యత అంటూ వారు పరిశ్రమలస్థాపనలో ముందుకు రావాలని కోరారు.

"నేను నేను అనుకొనే రోజులు పోయాయి మనం మనం అనుకోవాలి. నేను ఒక్కడినే సమాజం అనుకొంటే సరిపోదు. ఎవరైతే పదిమందికి ఉపాధి కల్పిస్తారో మరే విజయైన మానవుడు" అని ఆయన అన్నారు.

రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలనే ఆశతను తమ వద్ద ఉంచుకొన్నామని ముఖ్యమంత్రి అంటూ, పారిశ్రామికవేత్తలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు కల్పించైనా రాష్ట్రాన్ని అభివృద్ధిచేసుకోవాలని అన్నారు.

పరిశ్రమల స్థాపనకు అవసరమయిన సహజవనరులు, చాలినంత విద్యుత్ రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు, పరిశ్రమలు హైదరాబాదు సమీపంలోనే గాకుండా వికేంద్రీకరించ బడాలని ముఖ్యమంత్రి చెప్పారు.

సూటికి 50 శాతం మంది దారిద్ర్య రేఖ దిగువన ఉన్నారని వారికి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. మన విజ్ఞానం పెరగేకొద్దీ నిర్మాణాలకే ఉపయోగపడాలని ఆయన చెప్పారు.

ప్రజల అవసరాలు, రాష్ట్ర ప్రభుత్వ దాయత్వలు ఎక్కువయ్యాయని, అయితే కేంద్రంనుండి అనుకున్న మేరకు ఆర్థిక బలం లభించడం లేదని శ్రీ రామారావు తెలియజేశారు. అందుచే కేంద్ర రాష్ట్ర సంబంధాలను సమిష్టి చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు.

నల్గొండ జిల్లా ఇప్పటి వరకూ వెనుకబడిన ప్రాంతంగానే ఉన్నదని, ఏవిధంగా ఈ జిల్లాను స్వయంకాలం చేసుకోగలుగుతామనే ప్రభుత్వ ఆలోచన అని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ పరిశ్రమను అవసరంగా తీసుకొని ఈ జిల్లాలో మరిన్ని పరిశ్రమల స్థాపన కావాలన్న ఆశాభావాన్ని శ్రీ రామారావు వ్యక్తం చేశారు.

సభకు అధ్యక్షత వహించిన వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె. దామోదర్ రెడ్డి నిరంతరము కరువు కాటకాలకు గురవుతున్న నల్గొండ జిల్లాలో వెంకోల్పుతున్న ఈ పరిశ్రమను ఒక రాసుకగా పేర్కొంటూ యజమాన్యానికి అభినందనలు తెలిపారు.

రాష్ట్రం వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధిచెందాలని, ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు సహాయం అందిస్తున్న కారణంగా వ్యవసాయాభివృద్ధి కృషిలో తమవంతు సహాయ సహకారాలను పారిశ్రామిక వేత్తలు అందించాలని కోరారు.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జస్టిస్ పి. ఎల్. నరసింహారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా 417 మధ్య సిద్ధపరిశ్రమలు పరిశ్రమను ప్రోత్సహించబడ్డాయని, జరిగిందని, వీటిలో రు. 1577 కోట్లు పెట్టుబడి పెట్టడం జరిగిందని. ఈ పరిశ్రమల వల్ల 2.64 లక్షల మందికి ఉపాధి లభించిందని చెప్పారు.

నల్గొండ జిల్లా వ్యవసాయపరమైన ముఖ్యంగా ఎత్తి, వేరుశనగ పండే ప్రాంతాలపై ఆధారపడిన పరిశ్రమలు నెలకొల్పే అవకాశాలు ఉన్నాయన్నారు.

పారిశ్రామికాభివృద్ధి సంస్థకు ప్రభుత్వం సాలీనా 4 నుండి 6 కోట్ల రూపాయలు ఇస్తోందని, ఇక నుండి వారానికి రెండు పరిశ్రమలు స్థాపించబడుతున్నందున ప్రభుత్వం సంస్థకు సహకరించాలని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

స్థానిక శాసన సభ్యుడు శ్రీ కె. నరసింహారెడ్డి ప్రసంగిస్తూ హైదరాబాదుకు దగ్గరగా ఉండటం వల్ల పరిశ్రమలు నెలకొల్పేటప్పుడు షామీర్ పేటను పరిశ్రమలకు రిజర్వాయర్‌గా చేస్తే భువనగిరి తాలూకాలో గూడూరు వంటి ప్రాంతానికి నీటి సౌకర్యం ఏర్పడగలదని సూచించారు.

ఇలాంటి లేక తాలూకాలో మంచినీరు ఏర్పడిందని వ్యవసాయపనులు వెలకట్టలేని సాయపు పనులు పోయాయని. పరిపాలనను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని తగిన సహాయం అందజేయాలని కోరారు.

భువనగిరి తాలూకాను పారిశ్రామికంగా వెనుకబడిన తాలూకాగా ప్రకటించాలని ఈ కొత్త పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పించాలని శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

భువనగిరి సమితి అధ్యక్షుడు శ్రీ మాదవ రెడ్డి పోరుంపాడు నీటిని షామీర్ పేటకు ఇవ్వకుండా తమ పాలిట ఇబ్బందులు కలుగుతున్నాయని, గూడూరు గ్రామంలో మంచినీటి లేదని ప్రజల్లో వద్దిలు గడిత నీటిపంపిణీ ఏర్పాటు చేయాలని కోరారు.

ఆంధ్ర సిమెంట్ ప్రొడక్ట్స్ అధ్యక్షులు శ్రీ ఎం. పి. మూర్తి గూడూరు ప్రసంగించారు. ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. భీమరాజు వందనసమర్పణ చేస్తూ గూడూరు గ్రామంలో పాఠశాల భవనానికి రిక్షిణనీటి సరఫరా వసతికాకి తమ సంస్థ తగుసహాయం అందించగలదని హామీ ఇచ్చారు.

మీకు "నీటి ఎద్దడి" గండం వుంది!

గుజరాత్‌లో వరదల బీభత్సం: 51 మంది మృతి

రాజ్‌కోట్, జూన్ 23:

భారీ వర్షాల పరిణామంగా జునాగఢ్ జిల్లా వంథలి, సావర్ ఘట్టలలో 38 మంది మరణించారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ కె. జి. పటేల్ ఉన్నట్టు తెలియజేశారు.

రాజ్‌కోట్ జిల్లాలో యిద్దరు, భావనగిరి జిల్లాలో యిద్దరు ఇప్పటికే మృత్యువాతపడ్డారు.

225 గ్రామాలలోని 15 లక్షల మందికి వైద్య, విమాన సౌకర్యం సమకూర్చబడుతున్నాయి.

వాన, వరదలకు మొత్తం 51 మంది మృతి చెందినట్లు అంచనా వేస్తున్నారు.

పోరుబందర్ నాలుగు అడుగులు మేరకు 8 అంగుళాలు నీళ్లున్నాయి. చాలా మంది కష్టనష్టాలు పడ్డారు. తల దాచుకున్నారనికి మానవులు వెళ్లి మృతి చెందినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

పట్టణ ప్రజలను రక్షించడానికి వెళ్లిన జవాన్ కూడా పట్టణ సమీపంలో మునిగి చనిపోయారని ఆయన చెప్పారు.

సౌరాష్ట్ర ప్రాంతంలో జనులు తగ్గడంలో సైన్యం వైమానిక దళం నేడు చురుకుగా పనులు కార్య కలాపాలలో పాల్గొన్నాయి.

వరదలలో చిక్కుకుపడిన వారిని రక్షించడానికి సైన్యం సాయపడుతూ ఉండగా మెరుపు దళం విమానాల ద్వారా విపత్ప్రాంతాలను పరిశీలిస్తున్నది, అవి పొట్లాలను జారవిడుస్తున్నది.

అనేక ప్రాంతాలలో చెలికమ్యూనికేషన్, రోడ్ సమ్మేళనాలకు దెబ్బ తగిలినందువల్ల మేరకు సమాచారం సంబంధించిందో సరిగా తెలియడం లేదని, కొద్ది కొద్దిగా మాత్రమే వార్తలు వస్తున్నాయి సహాయ కార్యకలాపాలను నిర్వహిస్తున్న వారి ఒకరు తెల్పారు.

జునాగఢ్ ఒక లెయిన్ గోడ కూలి 12 పశువులు మరణించాయి. జునాగఢ్ జిల్లాలోని చోర్‌వాడ్ సమీపంలో ఒక శవం కనబడింది.

జునాగఢ్, పోర్‌బందర్, రాజ్‌కోట్ జిల్లాలలో అనేక ఇళ్లు కూలిపోవడం కాకా పాడవడం కాని జరిగినట్లు సహాయ కార్యకలాపాల అధికారి చెప్పారు. ఈ పట్టణాలలో ఇంకా నీరు నిలబడివున్నది.

ఎక్కడెక్కడ ప్రజలు వరద నీటిలో చిక్కుబడిపోయారో తెలుసుకోవడానికి విమానం ద్వారా సర్వే జరపాలని, సహాయ కార్యకలాపాలు నిర్వహించాలని ఢిల్లీ కలెక్టరుకు అదేశాలివ్వబడినట్లు అధికారి చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ మాదవసింగ్ సోలంకి వరద దెబ్బతిన్న ప్రాంతాలను విమానం ద్వారా సర్వే చేశారు ఆయన పెంటహోం మంత్రి శ్రీ ప్రవీణ్ పటేల్, వ్యవసాయ శాఖమంత్రి శ్రీ అమర్ సింగ్ చౌదరి వెళ్లారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 23:

పార్లమెంటు వర్షాకాల సమావేశం జూలై 25 న ప్రారంభమవుతుందని అధికార రీత్యా ప్రకటించడం జరిగింది, ఈ సమావేశాలు ఆగస్టు 26 వరకు జరుగుతాయి.

న్యూఢిల్లీ, జూన్ 23:

సిరియా, లిబియా, తమనుకు ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు వెంటనే జోక్యం చేసుకోవలసిందిగా భారతను పి. ఎల్. వో. కోరింది.

సంక్షోభాన్ని తొలగించేందుకు సిరియా లిబియాలపై అంతర్జాతీయ ఆధ్యక్షులుగా వత్తిడి తేవలసిందిగా శ్రీమతి గాంధీ శ్రీ అరాఫత్ కోరారు.

ఉత్తరాంధ్రకు వర్షసూచన

విశాఖపట్నం, జూన్ 23:

బంగాళాఖాతంలో ఆంధ్ర కోస్తాకు ఉత్తరంగా గురువారం ఉదయం అల్పపీడన ప్రాంతం ఏర్పడినట్టు వాతావరణ శాఖ కార్యాలయ ప్రతినిధి ఒకరు పి. టి. ఐ. కి తెలిపారు.

ఇది వాయుగుండ గామారి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తూర్పుగోదావరి పశ్చిమగోదావరిలలో వచ్చేరెండు రోజుల్లో భారీవర్షాలు కురవవచ్చునని వాతావరణశాఖ అంచనా వేస్తున్నది

బి. జె. పి. ప్రతిపక్షాల సమావేశం బహిష్కరణ

న్యూఢిల్లీ, జూన్ 23:

పంజాబ్ పరిస్థితిని చక్కదిద్దటానికి శ్రీ హెచ్. ఎస్. బరనాగన్ జూన్ 30న ఢిల్లీలో ఏటు చేసిన ప్రతిపక్ష నాయకుల సమావేశాలు భారతీయ జనతాపార్టీ బహిష్కరించింది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. కె. అద్వాని ప్రకటనలో ఈ విషయం వెల్లడించారు. పంజాబ్‌లో ఇప్పుడేర్పడిన పరిస్థితికి ప్రత్యేకమే ప్రధానంగా బాధ్యత గాంధీవలని పుంటుందని, తమ పార్టీ అభిప్రాయపడుతున్నదని అయితే ఉత్కాదనతో సంబంధాలు తెంచుకోవడానికి అకాలీదళ్ ఇష్టపడటం లేదని తొరితో తెగతెంపులు చేసుకోగల శక్తి అకాలీదళ్‌కు లేదని ఆయన అన్నారు. పంజాబ్‌లో జరుగుతున్న దౌర్జన్యాలు. ఈ శక్తులను చూచి మోసపోవద్దని, దేశ సమైక్యతకు, సంక్షేమానికి కృషి చేయమని యువకులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

సమావేశాలకు హాజరయిన కేంద్ర మంత్రి శ్రీ హెచ్. ఎల్. భగత్, కీడల శాఖమంత్రి శ్రీ బూటా సింగ్ యాత్రాశాఖ సహాయ మంత్రి శ్రీ కుల్దీప్ అలంఖాన్ శ్రీ మహమ్మద్ యూసఫ్, తదితరులు కూడా ప్రసంగించారు.

కాంగ్రెస్ తమ పార్టీకి సంబంధం లేదని ఖచ్చితంగా ప్రకటించడమేకాక అకాలీదళ్ ఆ దౌర్జన్య చర్యలను ఖండించి అవి నిలువు చేయవలేట్లు చూడాలనీ అందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలనీ శ్రీ అద్వానీ కోరారు.

శ్రీ బరనాగన్ ఆహ్వానానికి సమాధానం వ్రాస్తూ శ్రీ అద్వానీ ఈ విషయాన్ని గురించి తాము తమ సహచరులతో చర్చించామనీ, పంజాబ్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ప్రతిపక్ష నాయకుల సమావేశం వల్ల ప్రయోజనం వుంటుందని తాము అనుకోవడం లేదనీ అన్నారు.

ఇకముందు ప్రతిపక్ష నాయకుల సమావేశాలు జరిపేముందు చర్చనీయాంశాలను గురించి తేదీలను గురించి ఇష్టాగోష్ఠి చర్చలలో నిర్ణయించాలని ఆయన అన్నారు.

పంజాబ్ దౌర్జన్య కాండను ప్రతిపక్షాలు ఖండించ లేదని ప్రధాని శ్రీమతి గాంధీ ఆనటం తప్పని, ప్రతి దౌర్జన్య చర్యనూ బి. జె. పి. ఖండించిందనీ ఆయన అన్నారు.

దౌరన్య, వ్యేటు కార్యకలాపాలు దల్ ఖాల్సా పేరిట, జరుగుతున్నాయనీ, ఈ దల్ ఖాల్సాకు అదిలో ప్రోత్సాహం యిస్తోంది. యిప్పటి పాలకపక్షంలోని పెద్దలేనన్న విషయాన్ని తాము విస్తారంగా జాలమని ఆయన అన్నారు.

ప్రతిపక్ష నాయకుల సమావేశంలో తమ పార్టీ పాల్గొనబోదని లోకదల్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ యిదివరకే ప్రకటించారు.

సజయగాంధి పేరు దుర్వినియోగం

న్యూఢిల్లీ, జూన్ 23:

సంజయ్‌గాంధీ అకీరి పాల్జేసేందుకు కొన ఆయన పేరును దుర్వినియోగం చేస్తున్నారని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

ప్రస్తుతాన్ని "సన్ ఆఫ్ ఇండియా" మాటలం వద్ది సంజయ్ గాంధీ జన్మదిన సందర్భంగా ఏర్పాటైన సభ్యులనుంగిస్తూ, అలాచేయడం ద్వారా దేశసమైక్యతకు ప్రాతిపదికగా కలుగ చేస్తున్నారని అమె అన్నారు.

అలా వారిని గట్టిగా ఎదుర్కొని, సంజయ్ ఆశయాదర్శాలను నాశనం చేయడానికి చేయాలని యువకులకు అమె విజ్ఞప్తి చేశారు.

ఎక్కడ సందర్భం హింసలకు పాల్పడ్డ శ్రీమతిగాంధీ నిరసించారు. గాజుకు పేర ఇలాంటి చర్యలకు దిగడం భద్రతకే ముప్పుగా పరిణమించ నున్నదని.

గాంధీ తమ పుత్రుడేనని, ఆయన భారతీయ పుత్రుడని భారత జాతివిడ్డ అతనికి ప్రత్యేక అలాంటివి అని ఆమె తమ కుమారుడు కాదు దేశం తమది కావడం వల్ల కారణమని ప్రధాని అన్నారు.

ఎ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ గాంధీ ప్రసంగిస్తూ శ్రీ సంజయ్ గాంధీ పేరుతో కొన్ని దుష్టశక్తులు దేశాన్ని బలహీనపరుస్తున్నాయి. ఈ శక్తులను చూచి మోసపోవద్దని, దేశ సమైక్యతకు, సంక్షేమానికి కృషి చేయమని యువకులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

సంజయ్‌మంచ్ మద్దతుదార్ల అరెస్టు

నిన్న అర్ధరాత్రి బలవంతంగా శాంతి వనంలో ప్రవేశించడానికి పయత్నించిన 91 మంది రాష్ట్రీయ సంజయ్‌మంచ్ మద్దతుదారులను పోలీసు బందోబస్తుకి తీసుకున్నారు.

సంజయ్ గాంధి తృతీయ వర్ధంతి సందర్భంలో ఆయనకు శ్రద్ధాంజలి ఘటించడానికి శాంతివనంలోకి వెళ్లనున్న తమ కార్యకర్తలను పోలీసులు కొట్టినట్లు మంచ్ ఆరోపించింది

కాని రాత్రి 8 గంటల నుండి తెల్లవారు జాము 5 గంటల వరకు శాంతివనంలోకి ఎవరూ వెళ్ళకూడదని, అందువల్ల వారిని నిర్బంధంలో తీసుకున్నామని పోలీసు ప్రతినిధి ఒకరు తెలిపారు.

శాంతివనం ప్రవేశ వేళల గురించి కేర్‌టేకర్ వృత్తంగా చెప్పినప్పటికీ నిరసన వారు లోపల ప్రవేశించడానికి ప్రయత్నించారని పోలీసు ప్రతినిధి చెప్పారు. వారిని ఈ రోజు ఉదయం 7-15 గంటలకు విడిచిపెట్టారు.

మంచ్ మద్దతుదారులకు నాయకత్వం వహించిన పార్టీ మెంటు సభ్యుడు శ్రీ కల్యాణ్ సోనేకర్ మంచ్ కార్యదర్శి శ్రీ జె. ఎన్. మిశ్రా పోలీసు దుర్వినియోగాన్ని ఖండిస్తూ ఒక ప్రకటన చేశారు.

పాండిచేరిలో రాష్ట్రపతి పాలన?

న్యూఢిల్లీ, జూన్ 23:

పాండిచేరిలో రాష్ట్రపతి పాలన విధింపబడుతున్నట్టు తెలుస్తున్నది. లెఫ్టినెంటు గవర్నరు శ్రీ ఎం. బాండీ పంపిన నివేదిక గురువారంనాడు కేంద్ర ప్రభుత్వానికి అందింది, శుక్రవారంనాడు కేంద్ర కాబినెట్ సమావేశం జరగవలసి వున్నది.

డి యం కె అధ్యక్షుడు శ్రీ కరుణానిధి రాష్ట్రపతికి ఒక టెలిగ్రామ్ పంపుతూ తమ పార్టీ మంత్రివర్గానికి మెజారిటీ మద్దతు వున్నందున ప్రభుత్వం కొనసాగనివ్వాలని. లెఫ్టినెంట్ గవర్నర్ ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించబడ్డ ననే భయంతో తాను ఈ టెలిగ్రామ్ ఇస్తున్నానని అన్నారు. 30 మంది సభ్యుల సభలో తమ పార్టీ వాడు 13 మంది గాక పి. పి. యం., ముస్లిం లీగ్ సభ్యులు ఇద్దరు తమకు మద్దతు ప్రకటించిన విషయం ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పాండిచేరిలో డి. యం. కె. నాయకత్వంలోని మిశ్రమ మంత్రివర్గానికి కాంగ్రెస్ (ఐ) మద్దతు ఉపసంహరణవల్ల ప్రభుత్వం మెజారిటీ కోల్పోయిందని లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కె. యం. బాండి చెప్పారు.

ఈ పార్టీకి అసెంబ్లీలో మెజారిటీలేదని, తాను ఈ విషయం ముఖ్యమంత్రి శ్రీ డి. రామచంద్రన్‌కు స్పష్టంచేశానని ఆయన విలేఖరులకు చెప్పారు.

అలా పరిణామాలను ఎప్పటికప్పుడు కేంద్రానికి తెలియజేస్తున్నామని రాష్ట్రపతి ఆదేశం అనుసరిస్తామని శ్రీ బాండీ అన్నారు

పాండిచేరి అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 30 కాగా అందులో డి ఎం కె. బలం 13. ముగ్గురు సభ్యులున్న జనతా పార్టీగాని, ఒకే సభ్యుడున్న సి. పి యం. గాని డి. యం. కె. ప్రభుత్వాన్ని సమర్థిస్తుందనదానికి ఎలాంటి లిఖిత పూర్వక ఆధారాలు తమకు అందలేదని లెఫ్టినెంట్ గవర్నర్ చెప్పారు.

పాండిచేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఇ. నాథ్ గురువారంనాడు ఢిల్లీ వెళ్ళారు.

ఇది ఇలావుండగా, మద్రాసులో సి. పి. యం. నాయకుడు శ్రీ పి. రామమూర్తి ఒక ప్రకటన చేస్తూ, మంత్రి వర్గంలో చేరకుండా పాండిచేరిలో డి. యం. కె. ప్రభుత్వాన్ని సమర్థించాలని తమ పార్టీ పోలిట్‌బ్యూరో నిర్ణయించినట్టు వెల్లడించారు

అసెంబ్లీ విరద్దు చేయాలని లెఫ్టినెంట్ గవర్నర్ సిఫార్సు చేయబోతున్నట్లు వదంతులు విన్పిస్తున్నాయని, ఇదే నిజమైతే యింతకంటే రాజ్యాంగ విరుద్ధవర్తనం వుండబోదని సి. పి. ఎం. నాయకుడు శ్రీ పి. రామమూర్తి అన్నారు.

జనతాపక్ష నాయకుడు శ్రీ పి. ఉదిరవేలు గురువారం బాగా పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటనచేస్తూ డి. యం. కె. ప్రభుత్వానికి తమపార్టీకి చెందిన ముగ్గురు శాసనసభ్యుల మద్దతు ప్రకటించారు. పార్టీ అధిష్ఠానవర్గానికి ఇందుకు అనుమతి లభించినట్టు ఆయన తెల్పారు.

పాండిచేరి అసెంబ్లీ డిప్యూటీస్పీకర్ శ్రీ జోసెఫ్ మరియదాస్ ప్రస్తుతం ప్రొస్పెక్టస్‌లో వున్నారుఆయన తన పదవికి మద్దతులో నేమగిచుకుని తిరిగి వస్తున్నట్లు ఆయన కార్యాలయం ప్రతినిధి చెప్పారు.

ఏమైనారిటీ ప్రభుత్వం అధికారంలో వుండటానికి అనుమతించబడదని తమిళనాడులో అకారర పార్టీ ఎ ఐ. డి. యం. ప్రతినిధి ఒకరు అన్నారు. డి. యం. కె. కు ఈ పార్టీకి మధ్య పద్దగడ్డి వేస్తే భగ్నమంటతుందనే విషయం తెలిసిందే. ఇటీవలే పార్టీ మంచి బహిష్కరింపబడిన డి. యం. కె. సభ్యుడు ఒకరు అన్నా డి. యం. కె. లో చేరడంతో పాండిచేరిలో, ఆ పార్టీ శాసనసభ్యుల సంఖ్య రెండుకు పెరిగింది.

ఇది ఇలావుండగా అనఱ పాండిచేరిలో రాజకీయ సంక్షోభం వృద్ధికి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్ కారకుడని పాండిచేరి ముఖ్యమంత్రి శ్రీ డి. రామచంద్రన్ ఆరోపించారు. పాండిచేరిని తమిళ నాడులోకలుపుకోవాలని శ్రీ యం. జి. ఆర్. అకాంక్ష అని ఆయన అన్నారు.

(6వ పేజీ చూడుడు)

మీ ఆహారం
ఆరోగ్యకరంగా వుండాలంటే
రుచిగా, కమ్మగా వుండాలంటే
మీ పొదుపుకు తగినట్టుగా ఉండాలంటే



మీరు వాడవలసిన వంటనూనె
కేపాల్
రిఫైండు పత్తిగింజల నూనె

'కేపాల్' పత్తిగింజల రిఫైండు వంటనూనె గుండెజబ్బులకు కారణమైన కొలెస్టరాల్‌ను పెరగనీయదు. 'పూపా' అనే పదార్థం ఈ నూనెలో ఎక్కువ శాతంలో ఉంది. ఎంత ఎక్కువ 'పూపా' వుంటే అంత తక్కువ కొలెస్టరాల్ వుంటుంది.
ఈ దిగువ పట్టిక చూస్తే మీకే తెలుస్తుంది.

వంటనూనె	పూపాశాతం	వంటనూనె	పూపాశాతం
నెయ్యి	—	ఆవనూనె (రేడ్‌సీడ్‌నూనె)	18.1
వనస్పతి	1.9	వేరుశనగనూనె	26.0
కొబ్బరినూనె	2.5	నువ్వులనూనె	37.7
వెన్న	3.6	పత్తిగింజలనూనె	47.8

'కేపాల్' పత్తిగింజల నూనెలో వేపుళ్ళు కమ్మగా వుంటాయి. గొంతులో పొనరాదు మానె చేతి కంటదు తక్కువ పడుతుంది. అంటే ఎంతో లాభం.

PALLAVI

కోరమాండల్ అగ్రో ప్రొడక్ట్స్ అండ్ ఆయిల్స్ లిమిటెడ్
ఫ్యాక్టరీ : పోస్టు బాక్సు నెం. 34, జాండ్రపేట, చీరాల-523155.
రిజిస్టర్డు ఆఫీసు : 6-3, విక్రంపురి కాలనీ, సికింద్రాబాద్-500 003.
ASSISTED UNIT OF A.P.I.D.C.

★ కవలపిల్లలను పెంచటం సులభం కాదు

కవల పిల్లలను పెంచటం సులభం కాదు అని పర్యవేక్షకులు జర్మనీ శాస్త్రవేత్తలు తెలియజేశారు. కవల పిల్లలు పుట్టినపుడు మొదట్లో [illegible] అని వారి పెంపకం అదనపు భారమవుతుంది. వారిని పెంచడానికి, విద్యాబుద్ధులను నేర్పడానికి అర్థిక చిక్కులను స్థైర్యం పడుతోన్నారని తత్ఫలితం. [illegible] ఏక అదనపు ఖర్చు తప్పదు. [illegible] కాబట్టులోనే కవలలు పుడితే అదికార్లనుండి తలిదండ్రులు ఉద్యోగులైతే యజమానుల నుండి ఏ విధమైన సహాయం లభించదు. కవలల్లో ఏర్పడే పోట్లు గురించి, వారి పెంపకం గురించి ఏ రకమైన శాస్త్రీయ సమాచారం కూడా లభించడం లేదు. (గ్లోబల్)

★ పశ్చాత్తాపంతో శిరోముండనం

ఆంధ్రవైద్య అమ్మాయిలు కంటబడితే వెంటబడి వేధించే పోలీసాయి ఆవిష్కరించిన మనస్సు మార్చుకుని బుద్ధిమంతుడయ్యాడంటే నమ్మడం కష్టమే. కాని ఇలాంటి సంఘటన ఒకటి సినిమాలో ఇటీవల జరిగింది.

ఒక అబ్బాయి పోలీ అమ్మాయిని కూలి వెంటబడ్డాడు. అనేక ఇతనికి అవమాన చాలా కాలం నుంచి వుంది. ఈ సారి జరిగిన సంఘటన వింతగా మారింది. తన వెంటబడిన అబ్బాయిని కసిరి, తిట్టి తన్ని గ్రహించి క్షమాపణ చెప్పమని ఆ అమ్మాయి కోరింది. ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరిగింది.

ఆ అబ్బాయి పిరుదులన్నాడో ఏమోగాని, వెంటనే సంజ్ఞ చేసుకుని ఇంటెక్కిలా అమ్మాయిల వెంటబడనని శపథం చేశాడట!

★ స్త్రీలకు కాఫీపై మక్కువ

పశ్చిమ జర్మనీలో స్త్రీలకు కాఫీపై మక్కువ పెరుగుతున్నది. స్త్రీలలో ప్రతి పలుగురిలోనూ ఒకరు కాఫీ త్రాగేవారున్నారు. కాఫీ పురుషులు తిరిగి మాత్రం తక్కువగా ఉంది. పురుషులలో కాఫీ తాగేవారు కేవలం 19 శాతం ఉన్నారు. స్త్రీలు కాఫీ [illegible] ఇనిజ జలం, [illegible] ప్రాముఖ్యతనిస్తున్నారు. [illegible] తక్కువగా ఉంది. [illegible] ప్రధాన [illegible] పదార్థాలను [illegible] చేస్తే చేయగా [illegible] 676 తీసుకున్నారు. [illegible] 416 [illegible])

ఆంధ్ర సచిత్ర
వారపత్రిక చదవండి

రీజనల్ కాలేజి ఆఫ్
ఎడ్యుకేషన్, మైసూరు-6
గడువు పొడిగింపు

ఈదిగువ కోర్సులలో ప్రవేశమునకు గాను దరఖాస్తులు జారీచేయు గడువుతేదీని 25—6—1983 వరకును, పూర్తి చేసిన దరఖాస్తులు స్వీకరణకు 30—6—1983 వరకు పొడిగించ బడినది.
కాలాగుణం.ఎల్.ఎస్.సి., యు.డి., బి.పి.యి.డి ఎడిషం. బి.యిడి/ఎం. యిడి.

ప్రిన్సిపాల్

ఏజెంట్లు కావలెను

1984 క్యాలెండర్లు, షీటరు క్యాలెండర్లు కీచెయిన్లు, మరియు డైరీలకు ఆర్డర్లు బుక్ చేయు ఏజెంట్లు కావలెను. సంప్రదించండి.
Maharaj Calendar Company, Post Box No. 200, Sivakasi.

Indian Agro Technological Training Centre
New Bhoiguda;
Secunderabad-3. (AP)
Training for: LDC, UDC in Agri Banks, Garden Super, Field men, F; Asstt Poultry Super VDO's Craft Inst ఉద్యోగాలు చేయుటకు స్త్రీ,పురుషులనుండి శిక్షణకై దరఖాస్తులు కోరబడుచున్నవి. దూర ప్రాంతాలవారికి పోస్టుద్వారా కోచింగ్ ఇవ్వబడును. అర్హతలు: 7th Pass to డిగ్రీ పాస్ లేదా ఫెయిల్డ్ stipend శిక్షణ కాలంలో SC/ST రూ. 125, B.C. 115 ఇతరులకు 100 ఇవ్వబడును, శిక్షణ పూర్తి చేసిన వారు పై ఉద్యోగములలో నెలకు రు.650 జీతం పొందుటకు అర్హులు. నిర్ణీత దరఖాస్తు ఫారముల కొరకు రు. 4 ఎం. ఒ 14 రోజులలోగా పొందవచ్చు—డైరెక్టరు.

అంతుపట్టని వింత క్రిమి

హైదరాబాద్, జూన్ 23:

ఆంధ్ర మహిళా సభకు చెందిన అగ్రికల్చరీ సర్వీస్, మిడ్ వైఫ్ శిక్షణ కేంద్రంలో యిటీవల వచ్చిన వింత అంటువ్యాధికి కారణమేమిటో డాక్టర్లకు యింతవరకూ అర్థం కాలేదు. ఈ అంటువ్యాధి సోకిన 18మందిలో 11 మందికి అపెండైటిస్ సోకిందనే అనుమానంతో ఆపరేషన్ చేశారు.

వ్యాధి సోకిన వారి గొంతుకలను డాక్టర్లు క్షుణ్ణంగా పరీక్షించారు కాని వ్యాధి కారణం వారికి అంతుపట్టలేదు. అయితే గుర్తు తెలియని క్రిమి ఏదో ఈ వ్యాధికి కారణమని అనుకుంటున్నారు. వ్యాధి మాత్రం అపెండైటిస్ అని గాంధి మెడికల్ కాలేజి డాక్టర్లు ఖచ్చితంగా అభిప్రాయపడుతున్నారు.

హాస్టల్‌కు సరఫరా చేయబడే పీటిని కార్పొరేషన్‌వారు జాతీయ పౌష్టికాహార సంస్థవారు పరీక్షించారు, మార్కెట్‌లో వుండే హానికరమైన క్రిములు అందులో వున్నాయని వారు నిర్ధారించారు. అయితే ఈ పీటిని త్రాగటానికైనా వాడుకోవటానికైనా ఉపయోగించలేదని మహిళా సభ అధికారులు అంటున్నారు.

ఇదిలా వుండగా హాస్టళ్లను తిరిగి తెరిచారు. అంతా సజావుగా జరిగిపోతున్నది.

వివాహం

ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ ఎం. మాధవరావు పోడపాటి చి॥ రామమోహనరావుకు విజయవాడ నాస్తవ్యులు శ్రీ బోయాడు వెంకటేశ్వర్లు తృతీయ పుత్రిక చి॥ సౌ॥ రాధను ఇచ్చి గాంధీనగరంలోని నిమ్మగడ్డ వారి కళ్యాణ మండపంలో 22వ తేదీ బుధవారం రాత్రి వైదికంగా వివాహం జరిపించారు. వివాహానికి పలువురు ప్రముఖులు, పెద్దలు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

WANTED

Wanted Commission Agent for our1984PictureCalendars-Table Calendars. 20 x 30 Calendars. Monthly& Sheeter Calendars. Contact immediately.Pushpam Process, Sivakasi.626123

ఇన్‌స్పెక్టర్ గరుడ్

బొమ్మలు: బాపు పాటిత్
మాటలు : పెనియస్

పటిత దొంగబడినవారు జాగ్రత్త!



సుద్దముక్కయినాలేని కనిష్టపు నంద్యాల మునిసిపల్ పాఠశాలలు

నంద్యాల, జూన్ 22:

ఉపాధ్యాయులకు కావలసిన చాక్ పీసులు దస్తర్లు, పెన్సిల్ బుక్కులు, నోట్ బుక్కులు, అటెండెన్స్ రిజిస్టర్లు మొదలగు నిత్యమూ వాడేవి, విద్యార్థులకు అవసరమైన అడ్మిషను పారాలు, కాండక్ట్ సర్టిఫికేట్లు, టి.సి., పారాలు, ప్రోగ్రెస్ కార్డులు మొదలగు సర్టిఫికెట్లు స్థానిక మున్సిపల్ రెండు పాఠశాలలకు గత రెండు సంవత్సరాలుగా మున్సిపాల్టీ అధికారులు సరఫరా చేయటం లేదని, విద్యార్థులు చెల్లించే స్పెషల్ యితరాది ఫీజులకు గాను హైస్కూళ్ల కార్కులు రసీదులు యివ్వకపోవటంవల్ల అందువల్ల విద్యార్థులు ఫీజు చెల్లించారా లేదా అనే సంశయం తల్లి దండ్రులకు కల్గుతుండటం వల్ల తల్లి దండ్రులు విద్యార్థులను ప్రత్యేకం జరుగుతున్నదనీ వాపోతూ వదరి వెళ్లే విద్యార్థులే అన్నిరకాల సర్టిఫికెట్ల పాలు స్థానిక ప్రింటింగ్ ప్రెస్‌లందు కొనవలసి వస్తున్నదనీ ఇంతదూరంగా పాఠశాలల స్థాయి దిగజారి పోవటం దాలా బాధపడేయంగా ఉందని నంద్యాల మాజీ మున్సిపల్ కౌన్సిలరు శ్రీ యం. శంకరప్ప విద్యార్థుల తల్లి దండ్రులు తరపున ఒక ప్రకటనలో తెలిపారు.

గత రెండు సంవత్సరాలుగా ఇటు విద్యార్థులకూ అటు ఉపాధ్యాయులకు మున్సిపల్ ఆఫీసునుంచి "స్టేషనరీ" అందటంలేదని, అందువల్ల వీరు అనేకంగా యిబ్బందులకు గురవుతున్నారని శ్రీ శంకరప్ప ప్రకటనలో అరోపించారు.

ఈ పాఠశాలద్వారా స్పెషల్ ఫీజు క్రింద అనేక వేల మొత్తాలు ఏటా వసూలవుతున్నా ఈ స్టేషనరీ వస్తు క్రింద కర్చుచేయటం లేదని, అయితే ఈ మొత్తాలను గేమ్స్, డేమ్స్ అర్థికత్సు న్యూస్ పేపర్లు, లైబ్రరీ, స్కూలు వంటివి పరీక్షలందు తెల్లకాగితముల సరఫరా కామన్ పరీక్ష ఫీజు పత్రాల కొనగోళ్లకు స్పెషల్ ఫీజులు వాడుతున్నారనీ శ్రీ శంకరప్ప తెలిపారు. మున్సిపల్ ఆఫీసు వాండ్లను స్టేషనరీ గురించి అడిగితే అది ప్రింటింగ్ అవుతున్నాయనీ, వీటన్నిటి తిర్చుల క్రింద రు. 50. వాడుకోమని ఆఫీసు వాండ్లు పాఠశాలలవారికి తెలుపుతున్నారనీ, మొత్తంలో ఏఒక్క అయితముందని అందువల్ల పాఠశాలల నిర్వాహకులకు ఒక గడ్డు సమస్య అయిందనీ మాజీ కౌన్సిలర్ శ్రీ శంకరప్ప తెలిపారు.

విద్యార్థుల పరీక్షల అనంతరం ప్రోగ్రెస్ కార్డుల తనిఖి గతంలో తల్లి దండ్రులు చేసుకునే అవకాశం మార్కులు విషయాలపైతమపిల్లలనుండి వివరించేందుకు వీలయి విద్యార్థుల చదువులు మెరుగయ్యేవనీ, అయితే ప్రస్తుతం ఈ పాఠశాలందు అ ప్రోగ్రెస్ కార్డులు ప్రాయటం లేదన్నారు

మూడెవల్లిలోని హైస్కూల్ భవనాల కొరతవున్నదున విద్యార్థులకు ఇబ్బందిగా వుందని శ్రీ శంకరప్ప విజ్ఞప్తి చేశారు.

సబ్బులు, వనస్పతి ఒకే చోట తయారు

ఢిల్లీ, జూన్ 23:

సబ్బులు, వనస్పతి ఉత్పత్తి ఒకే ఆవరణలో జరగకుండా నంబాబ్ ప్రభుత్వం నిషేధించింది.

వనస్పతి తయారీలో గోమాంసం నుంచి తయారయ్యే కొవ్వును ఉపయోగిస్తున్నారన్న వార్తలు వెలువడంతో ఈనిషేధం విధించారు.

బరంపురంలో శ్రీశ్రీ కి శ్రద్ధాంజలి

బరంపురం, జూన్ 23: ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజంలో స్థానిక సాహితీ— సాంస్కృతిక సంస్థలన్నీ మహాకవి శ్రీశ్రీ అకాలమరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ సభ జరిపాయి. ఈ సభకు ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజం అధ్యక్షులు శ్రీ ఇ. ఎస్. ఆర్. మూర్తి అధ్యక్షత వహించారు.

డా. పి. విశేతాంగం శ్రీశ్రీ కవితాశక్తిని ప్రస్తుతించి, కళాశాలలో శ్రీశ్రీ కవితలు పాఠ్య ప్రణాళికలో చేర్చి, భావి తరాలకు శ్రీశ్రీ వంటి మహాకవిని గూర్చి మంచి అవగాహన కలిగేటట్టు తాను కృషి చేశానన్నారు.

శ్రీ కన్నబాబు శ్రీశ్రీ వంటి మహాకవి తెలుగువాడుగా పుట్టినందుకు జాతి కెంతో గర్వకారణమన్నారు. శ్రీశ్రీ మనం అన్న వల్లనగౌరవస్థానం యివ్వలేకపోయామని ఆవేదన వ్యక్తపర్చారు. ఆంధ్రవంచ్చిత సమితి ప్రతినిధిగా శ్రీధర్మపురి కృష్ణమూర్తి గారు శ్రీశ్రీ శ్రద్ధాంజలి ఘటిస్తూ, విప్లవ సాహిత్య పుష్పిక్కర్త, మహా ప్రవక్తల జీవితాంతం సామాన్య ప్రజల పక్షం నిల్చి సంగ్రామరంగంలో పెన్నుచూపిన మహావీరుడు శ్రీశ్రీ అన్నారు. వికాస ప్రతినిధిగా శ్రీ బి. ఎల్. ఎన్. స్వామి అధ్యక్షులు శ్రీజె. వి. రమణమూర్తి, స్నేహ ప్రతినిధిగా శ్రీజయచంద్ర మంచి గేయం చదివి జోహార్లు అర్పించారు. కామేశ్ శ్రీశ్రీ కవితా వైభవాని గూర్చి వ్యాసం చదివి శ్రద్ధాంజలి అర్పించారు. ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజం కార్యదర్శి శ్రీ జె. కేదారినాథ్‌గారు సభా కార్యక్రమం నిర్వహించారు శ్రీశ్రీ పేరుగా కవితలు పోటీ నిర్వహించబహుమతులివ్వడానికి సమాజం అధ్యక్షులు ప్రకటించారు. ఎంతాప తీర్మానం చదివి రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలిఘటించారు.

చిత్తూరు జిల్లాలో 3054 బోగస్ రేషను కార్డులు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

చిత్తూరు, జూన్22 :చిత్తూరుజిల్లాలో ఇంతవరకు 3054 బోగస్ కార్డులు పట్టుకున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ డి.లోకయ్య తెలిపారు. చిత్తూరు జిల్లాలో మొత్తం 6,36,608 కార్డులు ఉండగా, అందు పచ్చకార్డులు 1,57,887, పసుపుకార్డుల 4,75,667 కార్డులు ఉన్నవని, కాగా పట్టణ ప్రాంతంలో 62,000 పసుపు కార్డులు, 51,545 పచ్చకార్డులు, గ్రామీణ ప్రాంతంలో 95,887 పసుపు కార్డులు, 4.24,222 పచ్చ కార్డులు ఉన్నవన్నారు.

జిలాక్కు 11 వేల 800కిట్సులబియ్యం కేటాయింపబడుచున్నదని,కాని గత నెల నౌకదుకాణ డీలర్లు, ప్రజలు వెనువెంటనేబియ్యం కొనకుండా ఆలస్యం చేయడం వలన మే 31 తేదినాటి 30 వేల బస్తాలు మురిగి (లాప్) పోనుందని అన్నారు. జిల్లాలో అన్ని గ్రామాలలో బియ్యం అమ్మకం ఏర్పాట్లు గావించామని వెల్లడించారు.

నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుని ఎన్నిక: ఇం.కాం. గెలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23:

నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుని ఎన్నికలో కాం.గెస్ (ఐ) పక్షాన విజయం సాధించి జిల్లాలో కాం.గెస్(ఐ) పార్టీ పునరుజ్జీవానికి నాంది పలికిందని ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామమూర్తి పేర్కొన్నారు.

ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికలో నల్లపురెడ్డి వర్గం, అనెం వర్గం, కాదరి మాజీ శాసన సభ్యుడు యానంరెడ్డి వర్గం కలిసి తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా పట్లు శ్రీ రామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఎన్నికల్లో శ్రీ ఎన్. జనార్దనరెడ్డి అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ డోలేంది ప్రసాద్‌కు 13 ఓట్లు, ఎ. శ్రీనివాసులు రెడ్డి (తెలుగుదేశం) అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ దశరదరామిరెడ్డికి 8 ఓట్లు వచ్చాయని ఆయన అన్నారు.

శ్రీ రామమూర్తి తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు.

అభద్ర క్షణంలో శ్రీ నుపురెడ్డి శ్రీనివాసులరెడ్డి ఇద్దరు సభ్యులను ప్రభుత్వంచే నామినేట్ చేయించుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పురుశ్రీయారులు బెజవాడ పాపిరెడ్డి, నల్లపురెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కం వెంకటరెడ్డి విశేష కృషిచేసినారు. మంత్రి శ్రీ శ్రీనివాసులరెడ్డిగారి అంగిలము, ఆర్థిక బలం విరివిగా వుపయోగించిరు. అయినా విజయం కాంగ్రెసు (ఐ) అభ్యర్థికి వరించింది.

కాం గెస్ పార్టీ పార్శ్వక ఎన్నికలలో వోడిపోయినప్పటికి ఇంతో విశ్వాసంతో పట్టుదలతో పార్టీ పునర్జీవనానికి పార్టీలో ఐక్యతకు కార్యకర్తల్లోనైతిక బలం పొందించడానికి శ్రీ జనార్దనరెడ్డి పార్టీకార్యకర్తల సమావేశాల్ని బహిరంగ సభలు జరిపిస్తున్నారు. శ్రీ జనార్దనరెడ్డి కల్పించిన నైతికబలం, వారు చూపే గౌరవ కర్యకర్తల పట్టుదల తరువాతికి కారణం.

'గాంధి' సినిమాపై గుజరాత్‌ప్రభుత్వానికి హైకోర్టు నోటీసు

అహ్మదాబాద్, జూన్ 23:

ఆస్కార్ అవార్డులు గెలుచుకున్న "గాంధీ" సినిమా డిస్ట్రిబ్యూటర్ దాఖలు చేసుకున్న దరఖాస్తుపై గుజరాత్ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి షోకాజ్ నోటీసు పంపింది. రాష్ట్ర ప్రభుత్వం తన సమాధానాన్ని జూన్ 30 నాటికి పంపుకోవలసి ఉన్నది.

"గాంధీ"కి వినోదపు పన్ను మినహాయింపును ఆరు నెలలకు మాత్రమే పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఇండియా ఫిల్మ్ కమిటీ (స్వైవేటు లిమిటెడ్) తన దరఖాస్తులో సవాలు చేసింది.

గుజరాత్ ప్రభుత్వం మూడిరిగానే మహారాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును బొంబాయి హైకోర్టు కొట్టి వేసింది. 3 మాసాల గడువు తీరిపోగానే ఆ సినిమాలోని విద్య, సామాజిక ప్రయోజనాలు హరించుకుపోవని బొంబాయి హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

బ్రిటిష్ రాణి భారత్ సందర్శన

లండన్, జూన్ 23:

బ్రిటిష్ రాణి ఎలిజబెత్ వచ్చే నవంబరులో భారత్‌ను సందర్శించనున్నట్లు బుధవారం ప్రకటించారు. ఆమె శ్రీలంక, బంగ్లాదేశ్‌లను కూడా సందర్శిస్తారు.

భర్త ప్రిన్స్ ఫిలిప్‌తో కలిసి ఆమె నవంబరు 17న భారత్ చేరుకుంటారు. భారత్ సందర్శనానంతరం వారు విమానంలో బాంగ్లాదేశ్ వెళతారు.

భారత్ వెడుతూ దారిలో నవంబర్ 10-14 తేదీలలో కెన్యాను సందర్శిస్తామని కొత్త పార్లమెంటు సమావేశం ప్రారంభిస్తూ ఆమె తెలియజేశారు. అనంతరం నవంబరు 23న ఢిల్లీలో జరిగే కామన్వెల్త్ అధినేతల సమావేశానికి హాజరవుతామన్నారు.

బోజన పథకానికి తొట్టంబేడు వైముఖ్యం

చిత్తూరు, జూన్ 23 చిత్తూరుజిల్లా తొట్టంబేడు పంచాయితీ సమితి అసవర సమావేశం అధ్యక్షులు శ్రీ పాములకృష్ణయ్య అధ్యక్షతను జరిగింది. యీ సమితి అధ్యక్షులు గిరిజనులైనప్పటికి ప్రత్యేక విధి లేమీ కేటాయించబడలేదు. తొలుత మీటింగు బి. డి. ఒ., ప్రభుత్వ వుత్తర్వులు సమావేశం సమరించిన మధ్యాహ్న భోజన పథకం అమలుపై పంపిన నిబంధనలను వినిపించి యీ కార్యక్రమాన్ని పంచాయితీ అధ్యక్షులు జరుపవలసినట్లు తెలిపారు. విద్యా విస్తరణాధికారి ఉపాధ్యాయులను యీ పథకం నుండి తప్పించి విద్యార్థులకు చదువు చెప్పుటకు వీలుగా పర్యంచులు జరపాలని షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన కులాలకు చెందిన అందరి పిల్లలకు ఆదాయంతో నిమిత్తం లేకుండను, యితర కులాల వారికి మాత్రం వెంకు 250 రు. ల లోపు ఆదాయం గల వారి పిల్లలకే, పెట్టాలని తెలిపి, యీ విషయాలు గ్రామ కర్పం ద్వారా తెలుపుకొని, రేషన్ సరఫరా చేయాలని మాచించారు. అనేక పంచాయితీల పర్యంచులు, యీ పథకం అమలుకు, కట్టుడాలు, వంట పాత్రలు, నీరు, కట్టెలు వగైరా లన్నీ లభించుట లేదని, దీనిని పర్యంచులపై పెట్టరాదని, ప్రభుత్వ వుత్తర్వులను అమలు జరపరాదని తీర్మానించి పంపాని దీర్ఘచాదోపవాదాలమధ్య ప్రభుత్వమునకు యీ సమితి వారు ఆ పథకాన్ని అమలు జరుపుటకు సిద్ధంగాలేరని తెలియజేయు తీర్మానాన్ని ఏకగ్రీవంగా అంగీకరించారు.

మదనపల్లె మునిసిపల్ చైర్మన్ మృతి

తిరుపతి, జూన్ 23: మదనపల్లె మునిసిపల్ చైర్మన్ శ్రీ ఆర్. రెడ్డెప్పనాయుడు కాన్సర్ వల్ల మరణించారు.గతంలో మదనపల్లె మేజర్ పంచాయితీగా ఉండగా రెండు పర్యాయాలు అధ్యక్షుడిగా మరి మునిసిపాలిటీ అయ్యాక వరుసగా మూడు పర్యాయాలు చైర్మన్‌గా ఎన్నికై పట్టణాన్ని అభివృద్ధి పరచడంలో ఎంతో కృషి చేసినారు. వీరి మరణం పట్ల పట్టణ ప్రముఖులు పలువురు విచారం వ్యక్తం చేశారు. ఆయనకు 5గురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

వృద్ధుని అఘాయిత్యం

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం అతిథి గృహం ఎదురుగా 60 సంవత్సరాల వ్యక్తి కడు ఉద్దేశపూర్వకంగా ఒకటూరిస్టు బస్ క్రిందపడి ప్రమాదకరమైన పరిస్థితిని కొనితెచ్చుకున్నాడు. గంట సేపటి వరకు రక్తపు మడుగులో విలవిలలాడిన తరువాతనే పోలీసులు రంగ ప్రవేశం చేశారు. వృద్ధుని పేరు: గంగిరెడ్డి అని, వారుల్పాడు తాలూకా చంద్రగిరి నివాసి అని తెలిసింది. ప్రస్తుతం చికిత్స జరుగుతోంది.

పుత్తూరులో అగ్నిప్రమాదం

పుత్తూరు పట్టణంలోని ఎం. బి. లిక్విడ్‌కి అగ్నిప్రమాదం జరిగింది. 9 ఇళ్లు పూర్తిగా ఆహుతి అయ్యాయి. మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని చేరవేసి మంటలను అదుపులోనికి తీసుకొని వచ్చారు. ప్రమాద కారణం తెలియరాలేదు. మొత్తం నష్టం రు. 12 వేలు అని అంచనా.

ట్రాక్టర్ పై అన్నం ప్యాకెట్‌లు

చిత్తూరు మునిసిపాలిటీవారు ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్నపిల్లలకు మధ్యాహ్న భోజన పథకం క్రింద అన్నం పొట్లాలను చెత్త మోసేట్రాక్టర్‌పై పంపిణీ చేయడం వల్ల మిట్టూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆ అన్నం తిని వాంతులు చేసుకొన్నారని ఆ వార్డ్ కవున్సిలర్ ఆరోపించారు. ఇలా జరగడం పట్ల పలువురు నిరసన తెలియజేశారు. (స

పోస్ట్ మాస్టరు స్వంత వ్యాపారం

సూర్యాపేట, జూన్ 22:

సూర్యాపేట ఖమ్మం రోడ్ పోస్టాఫీసు లోని ఒక భాగం ఫీర్‌లెస్ ఏజెన్సీ అఫీసును అక్రమంగా నడుపుతున్నట్లు తెలిసింది. భవనం యజమాని కూడా పోస్టుమాస్టరే. పలుకుబడి ఉపయోగించి ఆ భవనాన్ని పోస్టాఫీసుకి కిరాయి ఇచ్చాడు. అందులో ఒక భాగం ఆఫీసు, రెండోది పోస్టుమాస్టరు నివాసం, ఇది ఇలా ఉండగా ఫెజీగిరి గ్రామ పోస్టుమాస్టరుగా యజమాని ఇదిలో అయ్యాడు. కాని ఇలవు పెట్టి ఫీర్‌లెస్ ఇన్సూరెన్సు ఏజన్సీ తీసుకొని వ్యాపారం మొదలు పెట్టి సూర్యాపేటలో తను అద్దె కిచ్చిన పోస్టాఫీసులో తన సొంత వ్యాపారం చేస్తున్నాడు. ఫజీగిరిలో తనకు పోస్టల్ నివాసగృహం ఉండగా ఇక్కడ కూడా ఆ వసతిని అనుభవిస్తూ ఉన్నాడని దీనిని పైఅధికారులు గుర్తించి తగిన చర్య తీసుకోవలసిందిగా పోస్టాఫీసు ఉద్యోగులు డాహాటంగా అంటున్నారు. (కం)

అస్మాన్‌గడ్ అభివృద్ధికి కృషి

హైదరాబాద్, జూన్ 22:

నగరంలోని అస్మాన్‌గడ్ ముఠికిదాడ ప్రాంతం లోని సమస్యలను పరిష్కరించడానికి ఒక పథ ఏర్పాటయింది. గాంధి నగరు, సంజయగాంధీ నగరు, అంబేద్కరు నగరు గుడిసె వాసుల గాంధి నగరు మరికి వాడల సంక్షేమ సంఘం అస్మాన్‌గడ్ మాక్ పేట అనే పేరుతో సంఘాన్ని శ్రీ అజీజ్ పాషా నాయకత్వమున స్థాపించారు. అధ్యక్షులు శ్రీయుతులు జి. వెంకయ్య ఉపాధ్యక్షులు శ్రీ కె. సంగప్ప, పి రామస్వామి. ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్. సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఆర్. యాదగిరి. ఎం.ఎ. హమ్మీద్, ఎల్.వి.వి.ప్రసాద్ మహమద్ హనీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు కోశాధికారి శ్రీ మహమ్మద్ సలీమ్.

8 ఆరాపత్ స్థావరాలు తిరుగుబాటుదార్ల వశం

డమాస్కస్, జూన్ 23: ఆరాఫత్‌కు అనుకూల స్థావరాలు ఎనిమిదింటిని వశం చేసుకొని, ఆరాఫత్ అనుకూల శక్తులను వెనక్కి వెడుతున్నామని పాలస్తీనా తిరుగుబాటుదారులు నిన్నిక్కడ పేర్కొన్నారు.

సిరియా సరిహద్దు నమీపంలో తత్ఫుల్ కాల్పులతో బాటు తీవ్ర పోరాటం జరుగుతున్నట్లు ఒక లెబనాన్ విలేఖరి తెలిపారు.

ఎక్కువ ప్రాణ నష్టం జరక్కుండా ఆరాఫత్ స్థావరాలను వశం చేసుకున్నట్లు ఒక ప్రతినిధి చెప్పారు.

మాన్నా— అంజర్ ప్రాంతంలో తిరుగుబాటుదారులు పూర్తి ఆధిపత్యం సాధించినట్లు కనిపిస్తోందని బీరూట్ రేడియో తన విలేఖరి వార్తను ఉటంకించింది.

తమ దళాలు ముందుకు సాగిపోతున్నాయనీ, విద్రోహులు (ఆరాఫత్ అనుయాయులు) పారిపోతున్నారనీ,చాల మంది వీరులు సమరంలో కలుపుతున్నారనీ తిరుగుబాటు వర్గం ప్రతినిధి చెప్పారు.

తాము స్వాధీనం చేసుకున్నఎనిమిది స్థావరాలు సిరియా సరిహద్దులో బీరూట్—డమాస్కస్ రహదారిపై వున్నట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

జమలాపురంలో రాజగోపుర నిర్మాణం

ఖమ్మం, జూన్ 23 జగద్గురు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జితేంద్ర సరస్వతి స్వాములవారు ఖమ్మం జిల్లా తక్కెళ్ళపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన లలితా మహాత్రిపుర సుందరి మరియూ రాజరాజేశ్వరి దేవాలయములకు ప్రారంభోత్సవము చేశారు. అనంతరి కలితాభిషేకం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ అపూర్వ దేవాలయములను నిర్మించిన లలితాపురి భక్తులు శ్రీ గుంటుపల్లి సత్యనారాయణగారు స్వామిజీ లభినందించారు. శ్రీ సత్యనారాయణ ఈ ధర్మ కార్యానికి ఎనిమిది లక్షలు వెచ్చించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందులకై మఖిల, ఖమ్మం తిరువూరు, కంచిచర్ల, తదితర ప్రదేశాల నుండి దాదాపు ఒక లక్ష మంది భక్తులు విచ్చేసారు. వచ్చిన వారికి ఏలాంటి అసౌకర్యం కలగకుండా మంచి బందోబస్తు పోలీసులు ఏర్పాటు చేసినట్లు కన్పించింది.

పీఠాధిపతి తన దివ్య సందేశంలో హిందూ ధర్మ పరిరక్షణార్థం దైవచింతన, వేద పరిరక్షణ ఆచరించవలసిందిగా కోరారు.

ప్రారంభంలో పీఠాధిపతి జమలాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానం సందర్శించి రాజగోపురం నిర్మాణానికై తంకు స్థాపన చేశారు. గోపుర నిర్మాణానికి దాదాపు నాలుగు లక్షలు ఖర్చవుతుందని అంచనా.

రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ మురళీధర్ స్వామిజీకి స్వాగతంపలికారు.

ప్రకటన
S. T. S Z P. O. High School,
Kotappakonda.

ఇందు మూలముగా యావన్మందికి తెలియ చేయునది — 1983—84వ సంవత్సరములో అనగా జూన్ 1983లో గుంటూరు జిల్లా, నరసరావుపేట తాలూకా, కోటప్పకొండ గ్రామములో పవు అర్యవైశ్య అన్నదాన సత్రములో గుంటూరు జిల్లాపరిషత్ యాజమాన్యములో శ్రీ కోటేశ్వర స్వామి జిల్లాపరిషత్ హైస్కూలు 6, 7, 8 తరగతులలో ప్రారంభింపబడుచున్నది.

ఆయా తరగతులలో చేరు విద్యార్థులు దరఖాస్తులు స్వదస్తూరీతో తెల్లకాగితముపై పూర్తిచేసి టి.సి.లతో సహా పై వుదహరించిన స్కూలు కమిటీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గారికి 6—7—83వ తేదీలోపల అందజేయు పలసినదిగా కోరడమైనది. విద్యార్థులకు హాస్టలు వసతి కూడా కలదు. దీనికి సంబంధించిన వివరములు ప్రాస్పెక్టస్‌లో చూడగలరు.

6,7తరగతులలో చేరువారు సంవత్సరము ఒకటికి రూ. 9—లు చొప్పున, 8వ తరగతిలోచేరువారు సంవత్సరము ఒనటికి రూ. 20—లు చొప్పున ఫీజు చెల్లించ వలయును. షెడ్యూలు క్రైబల్ జాతులు మరియు వెనుకబడిన తరగతుల వారు పైనవుదహరించిన ఫీజు చెల్లించ వలసిన అవసరములేదు.

సెక్రటరీ అండ్ కరస్పాండెంట్
యస్. టి. యస్. జడ్. పి. ఒ. హెచ్. స్కూల్, కోటప్పకొండ.

National remote sensing agency
ఎన్ ఆర్ ఎస్ ఏ
(భారత ప్రభుత్వం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ వారిచే ప్రతిపాదించ బడిన స్వయం ప్రతిపత్తి గల సంస్థ)

టెండరు నోటీసు

పని పేరు: ఎన్ ఆర్ ఎస్ ఏ. క్యాంపస్, బాలా నగర్ వద్ద బి పి బి మరియు ఐ ఎల్ బి పైన మొదటి అంతస్తులకు ఏ. సి. ప్లాంట్ రూమ్ నిర్మాణం.

అంచనా ఖరీదు: రూ. 1,30,000/—

1) పై పనిని చేయుటకై యితువంటి స్వభావము మరియు స్థాయి గల పనులు చేయుటలో అనుభవము గల కాంట్రాక్టర్‌ల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ కార్యాలయం నుండి పొందిన నిర్ణీత ఫారములలో సీలు వేసిన టెండర్లు డైరెక్టర్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ, హైదరాబాద్ వారిచే తేదీ 15—7- 1983 నాడు మ. 3 గంటల వరకు అందుకోబడి, సదరు టెండర్లు తేది 15—7—1983 నాడు సా. 4 గంటలకు హాజరయిన యజమానులు లేదా వారి ప్రతినిధులు మరియు టెండరుదారులు లేదా వారి ఏజెంట్ల సమక్షములో పై వారిచే తెరువబడును. తేది 15-7-83 నాడు మ. 3 గంటలకు తర్వాత ఎట్టి పరిస్థితుల యందును టెండర్లు అందుకోబడవు.

2) ప్రతిపాదించబడిన పనికి సంబంధించిన టెండరు పారములు మరియు యితర వివరాలను పెట్టు ఒకటికి రూ. 25/— (అక్షరాలా ఇరవైఐదు రూపాయలు మాత్రం) చెల్లించి (తిరిగి యివ్వబడదు) ఈ క్రింది సంతకం దారుని నుండి తేది 24—6—1983 నుండి ఏ పనిరోజున నైనా ఉ. 9—30 గం. మరియు 5—30 గంటల మధ్య పొంద వచ్చును.

3) ప్రతి టెండరుతో పాటుగా ధరావతు సొమ్ము క్రింద రూ. 1300/—లకు ఎన్. ఆర్. ఎస్. ఏ., హైదరాబాదు పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేదా ఏదయినా షెడ్యూల్డ్ బ్యాంక్ మీద తీసుకొన్న డిమాండు డ్రాఫ్టు జతపరచి పంపవలెను.

4) పని ప్రారంభించుటకు ఉత్తర్వు యిచ్చిన తేది నుండి నాలుగు నెలల లోపల పని పూర్తి చేయవలెను.

టెండరు నోటిఫికేషన్ నెం. ఎన్ ఆర్ ఎస్ ఏ—ఏ-11/83

కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు,
నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ,
బాలా నగర్, హైదరాబాద్-500

డా॥ బి. ఆర్. అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి

డా॥ బి. ఆర్. అంబేద్కర్ కాలేజి

1-8-1, చిక్కడపల్లి, హైదరాబాదు - 500 044.

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఈ క్రింది వాటిలో జూనియర్ లెక్చరర్లు:

ఇంగ్లీషు, ఎకనామిక్స్, లెక్కలు.

ఈ ఉద్యోగాలకు అభ్యర్థులు తమ మాస్టర్స్ డిగ్రీని ఆయా సబ్జెక్టులలో కనీసం 50% మార్కులతో మొదటి లేదా రెండవ తరగతిలో పాసై వుండవలెను. ఈ ఉద్యోగాలు షె. కు. అభ్యర్థులకు రిజర్వ్ చేయబడినవి. ఈ ఉద్యోగాలకు షె.కు. అభ్యర్థులు లభించని పక్షంలో ఇతరులు పరిశీలింపబడెదరు.

2. లైబ్రేరియన్:

అభ్యర్థులు గ్రాడ్యుయేట్ అయివుండి లైబ్రరీ సైన్సు డిగ్రీ కల్గివుండాలి

దీనికి అందరు దరఖాస్తు చేయవచ్చు.

i. పూర్తి వివరాలతో గల దరఖాస్తులకు ఇందుకు సంబంధించిన సర్టిఫికేట్లు కాపీలు జతపర్చి ఈ క్రింది సంతకం దారునికి 1983 జూలై 6 న గాని లేదా అంతకు ముందుగా గాని చేరునట్లు పంపవలెను.

ii) అభ్యర్థులు సెలక్షన్ కమిటీ ఎదుట ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చులపై హాజరు కావలెను.

iii) అభ్యర్థులు తెలుగు వీడియం క్లాసులు నిర్వహించగల్గివుండాలి.

జి. ఈశ్వర్ సెక్రటరీ.

IZRA/DAES/83

Advt. No. 4/83-Estt I

ALL INDIA INSTITUTE OF MEDICAL SCIENCES
New Delhi-110 029

Applications will be received by the Director, All India Institute of Medical Sciences, Ansari Nagar, New Delhi-110029 upto 25th July, 1983 on the prescribed forms available on request for the following temporary posts. Pay scale and number of vacancies mentioned against each post.

1. SENIOR INVESTIGATOR (For CRHS Project, Ballabhgarh) One (The post is reserved for Scheduled Castes candidates) Rs 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200.
2. DIETICIAN (for Human Nutrition Unit) One Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200.
3. ASSTT. ENGINEER (ELECTRICAL) Two Rs. 650-1200.
4. ASSTT. BLOOD TRANSFUSION OFFICER (HOSP) One Rs. 650-1200.
5. PHYSICIST. (for Radiodiagnosis) One (Reserved for Scheduled Castes candidates) Rs. 650-1200
6. CLINICAL PSYCHOLOGIST (for Paediatric Surgery) One Rs. 840-40-1000-EB-40-1200.
7. YOGA INSTRUCTOR (for Orthopaedics) One Rs. 840-40-1000-EB-40-1200.
8. DEPUTY NURSING SUPERINTENDENT (for Orthopaedics) One Rs 650-1200
9. SPEECH PATHOLOGIST One Rs. 650-30-740-35-880-EB-40-1040.
10. JR. RESEARCH OFFICER Three (One post each for Radiodiagnosis, Biophysics and Reproductive Biology) The post for Radiodiagnosis is reserved for Scheduled Castes candidates, 650-960+NPA for Medical Officers only.
11. OPERATOR (COMPUTER FACILITIES) One (Reserved for Scheduled Castes Candidates) Rs. 650-30-740-35-880-EB-40-960.
12. SENIOR NURSING TUTOR One (Reserved for Scheduled Castes Candidates) Rs. 650-960.
13. TUTOR IN NURSING Three (One reserved for Scheduled Castes Candidates) Rs. 550-25-750-EB-30-900
14. ASSTT. DIETICIAN (HOSP.) One (Reserved Scheduled Tribes Candidates) Rs 650-900.
15. JR. RESEARCH OFFICER FOR IMPLANTATION (WHO-CCRT) One Rs. 650-960.

All posts carry usual allowances as admissible to Central Government Servants of similar status stationed at Delhi/New Delhi.

Age Limit: 50 years for teaching posts and 30 years for non-teaching posts relaxable for Government servants, Scheduled Castes and Scheduled Tribes candiates or otherwise exceptionally qualified candidates. Upper age limit upto 5 years is relaxable in the case of Scheduled Castes and Scheduled Tribes candidates.

N.B.: The essential qualifications are relaxable at the discretion of the Selecting Authority.

Application forms and detailed information sheets can be obtained personally or on written request accompanied by a self addressed stamped (0.90 paise) envelope (23x8 c.m.) in size.

davp 83/90

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones: 36992, 35867.

అదనపు విభులు నిర్వహించరాదని నిర్ణయం

విజయవాడ, జూన్ 23: త్వరలో పదోన్నతి చేయడానికి సిద్ధం కావడంతోపాటు అదనపు విభులు నిర్వహించరాదని, బస్‌లు వోవర్ లోడింగ్‌కు తావుకావరాదని ఇక్కడ జరిగిన ఆర్. టి. సి. సేవల్ మజ్దూర్ యూనియన్, మినిస్టీరియల్ సిబ్బంది సంఘం ప్రాంతీయ సమావేశం నిర్ణయించింది. శ్రీ దొప్పల శంకరి అధ్యక్షత వహించారు. శ్రీ నీలం అప్పారావు స్వాగతం పలికారు.

మినిస్టీరియల్ సిబ్బంది రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి. వెంకటేశ్వరరావు కార్మికులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

సర్వశ్రీ కొల్లి లంజపయులు, అడపాల బాబూరావు, వడ్డే వీరాస్వామి, వై. ఎస్. ఆర్. ప్రసాద్ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ బి. వి. ఎస్. ఎన్. మూర్తి వందన సమర్పణ చేశారు.

యూరోపియన్ దేశాల పర్యటన నుండి తిరిగిరాగానే పాలం విమానాశ్రయంలో పత్రికాగోష్ఠి సల్పుతున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి.

5 ఏళ్లుగా ఉద్యోగిని తిప్పలు పెడ్తున్న బాంకు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23: తొలగించిన ఉద్యోగిని తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని ఐదేళ్ల క్రిందట ఇచ్చిన ఆదేశాలను గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఇంకా పరికా పాటించ చేయని ఉదంతం తెలియ వచ్చింది.

వాకా లక్ష్మయ్య అనే ఉద్యోగిని ఈ బ్యాంక్ 1977 నవంబర్ 16 న ఉద్యోగంలో నుంచి తొలగించింది. ఇతనిని తిరిగి పని లోకి చేర్చుకోవాలని గుంటూరు ఒకటవ సర్కిల్‌కు చెందిన పారిశ్రామిక సంబంధాల అధికారి 1978 మే 16న ఈ బ్యాంక్ సెక్రటరీని ఆదేశించాడు. సర్వీసులో అంతరాయం లేకుండా అతనిని ఉద్యోగంలో కొనసాగించాలని కూడా ఉత్తరువు చేశాడు. ఈ ఆదేశాలపై గుంటూరు కార్మిక న్యాయ స్థానానికి బ్యాంక్ సెక్రటరీ అప్పీలు చేశారు. 1979 ఫిబ్రవరి 26న న్యాయమూర్తి శ్రీ ఎన్. కృష్ణమూర్తి ఈ అప్పీలును కొట్టి వేశారు.

అయితే శ్రీ లక్ష్మయ్యను తిరిగి సర్వీసులో చేర్చుకోవడానికి బ్యాంక్ ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదు. తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని కోరుతూ శ్రీ లక్ష్మయ్య బ్యాంక్ అధ్యక్షునికి, సెక్రటరీకి ఐదు నెలల విజ్ఞాపనపత్రాలు సమర్పించినా ఫలితం లేక 1982 డిసెంబరు 18న రాష్ట్ర సహకారశాఖ మంత్రికి సంబంధిత పేపర్ల మెమొరాండం పంపారు.

దానివల్ల కూడా ప్రయోజనం లేక చివరకు 1983 ఫిబ్రవరి 22 న ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రం పంపారు. దానికి తరువాత 11న "రిమైండర్" పంపారు. తానే స్వయంగా రేపల్లె నుంచి ఇక్కడికి వచ్చి ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ విభాగంలో సోమవారం ఒకటో "రిమైండర్" సమర్పించారు.

అటు తర్వాత ఈ ప్రతినిధితో మాట్లాడుతూ శ్రీ లక్ష్మయ్య తన దైన్య స్థితిని వివరించారు.

ఇక్కడికి పోయి ఇలహీ సంగా కూట్టి వేశారు.

తన కున్న శ్రీ లక్ష్మయ్య సన్నటి గొంతుతో తడబడుతూ తన వయసు ఇప్పుడు యాభై ఎళ్ళని, తనకు నలుగురు పిల్లలు ఉన్నారని, రేపల్లెలో గత ఐదేళ్లుగా అతి కష్టంలో బ్రతుకు వెళ్ళదీస్తున్నామని చెప్పాడు. బ్యాంక్ రేపల్లె బ్రాంచ్‌లో క్యాషియర్‌గా రెగులర్ సర్వీసులో పని చేస్తున్న సమయంలో తనను ఉద్యోగం లోనుంచి తీసివేసారని, అప్పుడు తన జీత భత్యాలు ఒక వేయి రూపాయల దాకా ఉండేవని, ఇప్పటిదాకా ఉద్యోగంలో ఉంటే రూ 1610 ల దాకా వచ్చేవని చెప్పాడు.

పోస్టులు ఖాళీ లేనందు వల్ల తనను ఉద్యోగంలో నుంచి తొలగిస్తున్నట్లు తొలగింపు ఉత్తర్వులో పేర్కొన్నట్లు శ్రీ లక్ష్మయ్య చెప్పాడు.

తనకు న్యాయం జరుగుతుందనే ఆశ అయనలో ఇంకా చావలేదు. ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు తన వివరం తెలిస్తే అయన తనకు న్యాయం చేకూర్చగలరని శ్రీ లక్ష్మయ్య కొండంత ఆశను వ్యక్తం చేశారు.

కోపూరులో పట్టపగలు దారుణ హత్య

నెల్లూరు, జూన్ 23: నెల్లూరుకు సుమారు వెయ్యి ఎళ్ళ దూరంలోవున్న కోపూరులో పట్టపగలు సోమవారంనాడు మధ్యాహ్నం రోడ్డులో వున్న ఒక పిండి మిల్లు యజమాని కుమారుడు గాదిరాజు రవీంద్రబాబుపై 20 మంది హరిజనులు గొడ్డళ్ళు, కత్తులతో దాడి చేసి ఘోరంగా పొడిచి చంపేసినట్లు ఇక్కడకు తెలియవచ్చింది. అదే మిల్లులో వున్న రవీంద్ర తండ్రి గాదిరాజును బ్రహ్మాణ్యం అనేవ్యక్తుడిని కూడా వారు కర్రలతో, ఇనుప కమ్మీలతో కొట్టి పారిపోయారట. తీవ్రంగా గాయపడిన రవీంద్రబాబును నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా మరణించాడు. రవీంద్రబాబు మేజిస్ట్రేటుకు మరణ వాంగ్మూలంయిచ్చాడు. ఆ వాంగ్మూలం, తనను హరిజన వాడకు చెందిన సుందరం అనే అతని నాయకత్వంలో ఇద్దరి స్త్రీలతో సహా 20 మంది దాడి చేసి గాయపరిచినట్లు పేర్కొంటూ మరో ఇద్దరి పేర్లు కూడా చెప్పినట్లు తెలిసింది. నిన్న మధ్యాహ్నం ఈ హత్యకు ముందు క్యోతి, ఎం.ధనంజయుడు హరిజన యువకులకు, వేలూరు శ్రీనివాసరావు అనే యువకునితో ఘర్షణ జరిగి ఇద్దరికి స్వల్ప గాయాలు తగిలాయని, జ్యోతి హరిజనవాడకు వెళ్ళి జన్నాని తీసుకుని వచ్చాడని పోలీసు వర్గాలవారు పేర్కొన్నారు. హరిజనులు వచ్చేటప్పటికి వేలూరి శ్రీనివాసరావు లేనప్పుడున హతుడి బంధువులయిన గాదిరాజు భాస్కర్, గాదిరాజు శ్రీనివాసరావులను వారు తరిమారని, వారు పరిగెత్తి పారిపోయారని, తరువాత ఒక పిండి మిల్లు పారిపోయిన వారి బంధువులయిన రవీంద్రబాబు పిండి మిల్లులో వుండగా అతడిని హత్య చేశారని పోలీసులు చెప్పారు. నిన్నటి హత్యతో కోపూరు ప్రజలు భీతావహులయినారు. పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినందు వల్ల ప్రత్యేక సాయుధ పోలీసు దళాన్ని కోపూరుకు తరలించారు. కోపూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. జనార్దనరెడ్డి ఆధ్వర్యాన సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. కోటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులు పరారీలో వున్నారు. (వి)

నగ్నంగా తిరిగే బిచ్చగాళ్ళు

తెనాలి, జూన్ 23: తెనాలి పట్టణంలో పలుగురు లేక బదుగురు బిచ్చగాళ్ళు, పిచ్చివాళ్ళు, బట్టలు లేకుండా నగ్నంగా, రోడ్లవెంట అసహ్యకరంగా సంచరించు తున్నా ఎవ్వరికీ ఈ విషయం పట్టలేదు

ఇటు పోలీసువారు, అటు మున్సిపల్ అధికారులు గాని, తెనాలి పట్టణ పరిశుభ్రత, ఇలాంటి పిచ్చివారి గురించి, వీరే ఒకపర్యాయం తీసుకొనాలి! కాని వారు పట్టించుకొనుట లేదు.

ఆ పలుగురిలో స్త్రీలు, పురుషులు ఉన్నారు. వీరు ఎంతజుగుప్సాకరంగా, ఒంటిపై బట్టలులేకుండా దుర్వాసనతో పట్టణ ప్రజల మధ్యగా సంచరించు చున్నారు.

అతి రద్దీగా ఉండే ప్రాంతాలలో వారు తిరుగు చున్నారు. వారినిచూచి ప్రజలు ప్రక్కకు తప్పుకొని వెళ్లాల్సి వస్తున్నది.

పోలీస్ స్టేషన్ ముందు నుండి, రైల్వే పోలీసుల ముందు నుండి మున్సిపల్ ఆఫీసు ముందు వీరు ఎక్కువగా తిరుగుచున్నారు. వీరిని పట్టుకొని, వీరి పోషణకై మున్సిపల్వారికి పోలీసు వారికి కాని నిధులు లేవా? లేక ఉంటే మన కెందుకు అని వూరు కొన్నారా ?

తెనాలి పట్టణ మధ్యగా యున్న వాకలి చెరువు చుండి ప్రజలు భరించలేనంతగా దుర్వాసన వస్తున్నది.

మున్సిపాలిటీ వారు ఏ మాత్రము శ్రద్ధ చూపించుట లేదని ఇలా ఎందుకు జరుగుతున్నదని వారికి తెలుసుని పరిస్థితులలో వున్నామని వాకలి పేట ప్రజలు చెప్పారు. కనుక మున్సిపాలిటీవారు వెంటనే ఆ నీరు అరికట్టి, మంచినీరు చెరువుకు పెట్టాలని కోరారు.

పార్శ్వ శామీకరణకు నోచుకోని గుత్తితాలూకా కేంద్రం

గుత్తి, జూన్, 23: గతకాలంలో రైలుపై పేరెన్నిక గల చరిత్ర కలిగిన రాయలేలిన సీమలో ఒక ముఖ్యభాగంగా పేర్కొన్న జిల్లా అప్పటి గుత్తికోట నేటి గుత్తి తాలూకా రాజకీయంగా ఎంతో ముఖ్యంగా వున్నా ఒక ఉత్పత్తి కేంద్రాలకిగాని, ఒక పరిశ్రమకు గాని యింతవరకూ నోచుకొనక పోయింది. అన్ని వుండీ అల్లుడినోట్లో శని అన్నట్లు పట్టణంలో అర్థికంగా పలు కుటుంబాలు వుండి కూడా ఈ పట్టణ పరిస్థితులను పట్టించు కొనకుండా ఎవరి స్వార్థం వారు ఇంతవరకూ చూసుకుంటున్నారు. ఇంత వరకూ గుత్తి నామమాత్రం గానే తాలూకా కేంద్రముగా పరిగణింప బడుతున్నది. ఈ తాలూకాలని మునిసిపాలిటీ ఆధీనంలో ఉన్న గుంతకల్లు పట్టణం పారిశ్రామికంగా ఎంతో ముందంజ వేసి అభివృద్ధి సాధిస్తున్నాకూడా గుత్తి కోట్లో, గోప్పో అయినా పరిశ్రమల అభివృద్ధానికి నోచుకోని స్థితిలో ఉందని ఈ విషయమై పట్టణ పెద్దలు, ప్రముఖులు వెంటనే తలపెంచు కని గుత్తి పట్టణాన్ని పారిశ్రామిక కేంద్రంగా మార్చగలరనే ఆశిస్తున్నామని శ్రీ బండి దివాకర పేర్కొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 23

ఇటీవల ఎస్ఎస్ తరగతి ఉమ్మడి పరీక్షలలో ఇర్కిడి ఆఫీస్‌లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌కు చెందిన మాస్టర్ ఎ. వీ. రామకృష్ణ హైదరాబాద్ జిల్లాలో అత్యధిక మార్కులు సంపాదించి మొదటి రాంక్ తెచ్చుకొన్నాడని ఆ అబ్బాయి తండ్రి డాక్టర్ ఎం. వీరభద్రరావు తెలియజేశారు. మరొక విద్యార్థికి అత్యధిక మార్కులు వచ్చినట్లు జిల్లా ఏడవ తరగతి కామన్ బోర్డు తెలియజేసిందని కొన్ని పత్రికలలో వచ్చిన వార్త నిజంకాదని ఆయన ఒక ప్రకటనలో తెలిపాడు.

మాస్టర్ రామకృష్ణ అదనంగా మార్కులకుగాను అయిదువందల మార్కులు సంపాదించాడు. మరి ఇర్కిడి హైస్కూల్‌కు చెందిన మాస్టర్ వి. వి. సుబ్రహ్మణ్య కుమార్ అయిదువందల అయిదు మార్కులతో మొదటి రాంక్ సంపాదించినట్లు బోర్డు తెలియజేసిందని పత్రికలలో ప్రచురితమయినట్లు ఆయన తెలిపాడు.

బొగ్గుగనిలో ప్రమాదాలు

బుడాపెస్ట్, జూన్ 23: హంగేరీలోని ఒక బొగ్గుగనిలో చోటుచేసుకుంటే 36 మంది కార్మికులు మరణించారు. మరో బొగ్గుగనిలో దూలం కూలి ముగ్గురు కార్మికులు దాని క్రింద చిక్కుకుపోయారు.

బుడాపెస్టుకు వడమరగా 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒరోస్‌లాపోలోని మార్కుపెగి బొగ్గు గనిలో బుధవారం ఉదయం ప్రేలుడుసంభవించి 36 మంది మరణించారు. వీరిలో నలుగురు పోలెండుకు చెందినవారు.

బుడాపెస్టుకు తూర్పున దిక్కున ఉన్న కన్యాసేలోని బొగ్గుగనిలో దూలం కూలి ముగ్గురు కార్మికులు చిక్కుకుపోయినట్లు అధికార వార్తాసంస్థ ఎం.టి.ఐ.తెల్పింది. వీరిలో ఒకరిని కాపాడారు. మిగతా ఇద్దరిని కూడా కాపాడటానికి కృషి జరుగుతున్నది.

ప్రేలుడు జరిగిన సమయంలో మార్కుపెపి బొగ్గుగనిలో 90 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు టెలివిజన్ తెల్పింది.

చిరునామా మార్పు

హైదరాబాద్, జూన్ 22: ప్రస్తుతం అమీర్‌పేట దరంవరం రోడ్డు 7-1-31/31/ఏ నెంబరు భవనంలోవున్న రంగారెడ్డి జిల్లా ఉపాధి కేంద్రాన్ని అమీర్‌పేట రాష్ట్ర ఆరోగ్య రక్షణా సంస్థ కార్యాలయం ప్రక్కనగల 7-1-621 నెంబరు భవనంలోకి మార్చారు.

బస్సుస్టాండు కోసం విజ్ఞప్తి

పామర్రు, జూన్ 23: వచ్చే నెల 20 వ తేదీలోగా కృష్ణాజిల్లా పామర్రులో బస్ స్టాండు నిర్మాణానికి పునాదిరాయి వేయకపోతే 24 వ తేదీ నుండి, రిలే నిరాహారదీక్షను కూర్చోవలసిన పామర్రు వర్కర్స్ వర్కిల్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు లోంకి చర్ల రాధాకృష్ణ, పెనుమత్సపింహాద్రిదాసులు ముఖ్యమంత్రికి పంపిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేసారు.

25 వేల జనాభా కల్గిన పామర్రులో ప్రయాణీకులు ఎండకు ఎండి, వర్షానికి తడుస్తూ అనేక కష్టాలు పడుతున్నారని, మేమిచ్చిన ఈ నెల రోజులు గడువును ఉపయోగించుకొని వెంటనే పేకరణకు ఒక పథకాన్ని రూపొందించి తక్షణం బస్‌స్టాండును నిర్మించాలని అట్లు జరుగని పక్షంలో రాబోవు పరిణామాలకు ముఖ్యమంత్రే బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. అంతేకాక ఇటీవల తాము జరిపిన సర్వేలో పామర్రు ఎంతో వెనుకబడి ఉందని, ఈ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి అలక్ష్యంచేయక అభివృద్ధి కార్యక్రమములను చేపట్టాలని వారిరువురూ వినతిపత్రంలో తెలియజేసారు.

మామిడిచెట్లకు పట్టే బూడిదతెగులుకు నివారణోపాయం

న్యూఢిల్లీ, జూన్ 23: మామిడి చెట్లకు పట్టే బూడిద తెగులును సల్ఫర్ చల్లడం ద్వారా అరికట్ట వచ్చునని తమిళనాడుకుచెందిన శాస్త్రవేత్తలు తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్ మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులలో మామిడి తోటకు ఈ తెగులు సోకడం సాధారణమయిందని తిరుపూరాన్నికి చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు.

ఈ తెగులు వల్ల ఒక్క మహారాష్ట్రలోనే మామిడి సంటు దిగుబడిలో 20 శాతం నష్టం వాటిల్లుతున్నట్లు వారు చెప్పారు. ఈ తెగులు డిసెంబరు నుండి మార్చి నెలలో సోకుతున్నదని, ఆకులు, మామిడి పూత మీద బూడిద రంగులో ఈ తెగులు ఎదుతున్నదని, ఇందువల్ల మామిడి పూత లేదా పళ్ళు రాలిపోవడం వల్ల మామిడి పళ్ళ దిగుబడి తగ్గిపోతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు

పూతవూడే కాలంలో సల్ఫరు దాపడంతో ఈ తెగులు పట్టడానికి దోహదం చేస్తున్నదన్నారు. సల్ఫరులో కొంతకొంతగా పూడు లేదా వాసన పట్టి సల్ఫర్ చల్లినట్లయితే ఈ తెగులు అరికట్టవచ్చునని శాస్త్రవేత్తలు తెలిపారు.

తప్పక చదవండి!

భారతి

సాహిత్య మాసపత్రిక

★

తెలుగువారి సంస్కృతికి ప్రతిబింబం

★

విడి ప్రతి రూ. 4-00

ఈ కొత్త దంపతులవలె మీరు కూడా అతి మహా సుఖాన్ని అనుభవిస్తూ ఉండవచ్చు



తెలివిగల దంపతులు నిరోధ్‌ని వాడి పిల్లల మధ్య ఎడం వుండేట్లు చూసుకుంటారు

నిరోధ్—మేలు రకం రబ్బరు గర్భ నిరోధిని. నమ్మదగింది. సుకరమయింది—. ప్రతి ఒక్కటి ఎలక్ట్రానిక్స్‌తో పరీక్షంపబడింది. ప్రభుత్వ సబ్సిడీ వల్ల అతి చౌకగా అమ్ముతున్నారు.

దిగులు లేని సుఖ వివాహ జీవితానికి నిరోధ్ వాడండి

davp 82/181

డిస్ట్రిబ్యూటర్లు: బ్రూక్‌బాండ్ లిప్టన్, హిందుస్తాన్ లివర్, ఐ.టి.సి., టాటా ఆయిల్ మిల్స్, యూనియన్ కార్బైడ్, ఐ.డి.పి.ఎల్., స్మిత్‌క్లైన్ బీచమ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం, ఆనంద్ మాచ్ ఇండస్ట్రీస్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారి నామ సం. జ్యేష్ఠ శు. చతుర్దశి శుక్రవారం

1983 సం. జూన్ 24 శుక్రవారం. శు. చతుర్దశి: వ. 12.25. జ్యేష్ఠ : సా. 7.05, వర్జ్యం: రా. 3.52 నుండి 5.37 వరకు

1983వ సం. జూన్ 25 శనివారం బ [illegible] పూర్ణిమ వ. 2.2, మూల : రా. 9.25, వర్జ్యం. సా 7.40 నుండి 9.25 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లనీ.
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారి నామ సం. జ్యేష్ఠ శు. చతుర్దశి శుక్రవారం

అవకాశవాదపు రాజకీయాలు

అకాలీనాయకుడు సాంత్ హర్‌చంద్ లోంగోవాల్ వైఖరి మరింత కఠినంగా మారినట్లు తోస్తుంది. దేశీయాంగమంత్రి శ్రీ సేఠీకి ఆయన గురుముఖి లిపిలో ఒక లేఖ రాశారు. అందులో ఆయన కేంద్రప్రభుత్వం విధానాలని నిశితంగా విమర్శించారు. పంజాబు సమస్య పరిష్కరించాలనిగాని, పంజాబీలకి న్యాయం చేకూర్చాలనిగాని కేంద్రప్రభుత్వం కోరటంలేదని తమకి అనిపిస్తోందని శ్రీ లోంగోవాల్ ఆరోపించారు. ఇది ఇలాగ ఉండగా కేంద్రప్రభుత్వంవారు పంజాబులో దౌర్జన్యాలని అణచివెయ్యటానికి "నిశ్చయించుకున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి శ్రీ భిందర్ అనే పోలీసు అధికారిని పంజాబులో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియమిస్తున్నారుట. వారి దృష్టిలో సాంత్ హర్‌చంద్ లోంగోవాల్ పలుకుబడి తగ్గిపోతోంది. ఆయన సాంత్ జర్నయిల్ సింగ్ భిండ్రాన్‌వాలెని ఎదిరించగలిగిన బలం కలవాడుకాదని కేంద్రంలో అధికారంలో ఉన్నవారు అనుకుంటున్నారుట. పక్షపాతం లేకుండా పంజాబులోని పరిస్థితులని పరిశీలిస్తున్నవారికి సాంత్ హర్‌చంద్ లోంగోవాల్ మాత్రమేకాదు ప్రభుత్వంవారు (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ) కూడా సాంత్ జర్నెయిల్ సింగ్ భిండ్రాన్‌వాలెని చూసి భయపడుతున్నారనిపించి తీరుతుంది. అస్సామ్‌లో ఇతర రాష్ట్రాలలో అధికారంలో ఉన్నవారు ప్రదర్శించిన గట్టివైఖరిని పంజాబులో ప్రదర్శించలేకపోతున్నారు. జనతాపార్టీ వారు ప్రధాన మంత్రి తమ విధానం ఎలాగఉంటుందో స్పష్టంగా చెప్పాలని అంటున్నారు. శ్రీమతిగాంధీ ఇటువంటి విజ్ఞప్తులని గౌరవించగలరనిపించదు. ఇటీవల ఆమె కాశ్మీరులో చేసిన ఎన్నికల ప్రచారం ఎందరికో ఆశ్చర్యం కలగించింది. అంతేకాకుండా, అకాలీ తీవ్రవాదుల అభిమానులు కేంద్రంలో కొందరు ఉన్నారని చెప్పబడుతూ ఉంటుంది. అకాలీలతో కాంగ్రెసు (ఇందిర) వారూ, జనసంఘం వారూకూడా ఎప్పుడో ఒకప్పుడు సన్నిహితంగా ఉన్నవారే. శ్రీమతి గాంధీ ముస్లిమ్‌లీగితోనూ, ద్రావిడ సిద్ధాంతాలని చాటే రాజకీయపక్షాలతోనూ ఒప్పందాలు కుదుర్చుకొనటానికి ఎప్పుడూ వెనుకాడలేదు. అకాలీలతో మాత్రం ఆమె స్థిరమయిన ఏర్పాటు చేసుకోలేకపోతున్నారు. ఒకప్పుడు మదరాసులో హిందీ వ్యతిరేకోద్యమంలో వలే, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ఉద్యమం చెలరేగినప్పటిలాగే పంజాబులో కొందరు తీవ్రవాదుల ప్రచారాన్ని ఇతరులు ఎదుర్కొనలేకపోతున్నారు. పంజాబుని ఒక మత ప్రధానమయిన రాష్ట్రంగా మార్చటం భారతదేశం రాజ్యాంగానికి విరుద్ధం అనకతప్పదు. ఉత్తరప్రదేశ్‌యొక్క ఉత్తరప్రాంతాన్ని ఒక రాష్ట్రంగా వేరుచెయ్యాలని ఈమధ్యనే కొందరు మహమ్మదీయ ప్రముఖులు పరామర్శించేటప్పుడు కోరినట్లు కొన్ని వార్తలు వెలువడ్డాయి. ఇటువంటి పరిణామాలు చాలా అపాయకరమయినవి. ప్రతిపక్షాలవారూ, కాంగ్రెసు (ఇందిర) వారూకూడా ఈ సత్యాన్ని గుర్తించి తాత్కాలికమయిన ప్రయోజనాలకోసం కాకుండా దూరదృష్టితో వ్యవహరించగలరని ఆశించాలి. శ్రీమతి గాంధీ మొన్న ఎన్నికల సందర్భంలో కాశ్మీరు రాష్ట్రంలో చేసిన ప్రచార ప్రసంగాలు చాలా మందికే ఆశ్చర్యాన్ని కలిగించాయి ఆమె జమ్మూ ప్రాంతంలో హిందువులని రెచ్చగొట్టే విధంగా మాటలాడారని భారతీయ జనతా పార్టీవారు అన్నారు. పంజాబులో కనీసం నలభయి ఎనిమిదిశాతం హిందువులు ఉన్నారుట. సిక్కుమతం అనేది వేరే అనుకుంటే ఆ మతానికి చెందినవారు అన్నికులాలవారు సమానులు అని అంటారు. కాని ఆచరణలో కొన్ని కులాలకి చెందినవారిని ఇతరులు తక్కువగా చూసారని చెప్పబడుతూనే ఉంటుంది. భారతదేశానికి ఇది కొత్త ఏమీకాదు - మహమ్మదీయులలో, క్రైస్తవులలో సయితం కుల విభేదాలు ఉన్నట్లు తెలుస్తుంది. (అమెరికా సంయుక్తరాష్ట్రాలలో నల్లవారిని తక్కువగా చూస్తారు, దక్షిణ ఆఫ్రికాలో నల్లవారి పరిస్థితి చాలా హీనంగా ఉంటోంది, కొన్ని పశ్చిమ ఆసియా దేశాలలో బానిసలు ఇంకా ఉన్నట్లు వినపడుతూ ఉంటుంది. డచ్ రిపార్మ్‌డ్ చర్చి దక్షిణాఫ్రికాలోని జాతివివక్షజని బలపరుస్తున్నట్లు వార్తలు తెలుపుతాయి.) శ్రీమతి గాంధీ పంజాబులో హిందువుల వోటులకోసం ఏరకం ప్రచారం చేస్తారోనన్న భయం కొందరు ప్రతిపక్షాలవారిని పీడిస్తున్నట్లు ఊహించవచ్చు. ఏది ఏమయినప్పటికీ పంజాబులో అవకాశవాదపు రాజకీయాలలో పాలుగొనని రాజకీయపక్షం లేదనే అనిపిస్తుంది. పంజాబులో ఆ వేషాలకి లొంగిపోని ప్రముఖులు, కొందరు సిక్కులు, హిందువులమధ్య వైరం తగదని గట్టిగా ప్రచారంచేస్తే బాగా ఉంటుంది.

మన నౌకా వాణిజ్యానికి ప్రోత్సాహం చాలదా?

మన విదేశీ వ్యాపారమునకు సముద్ర నౌకా రవాణా పరిశ్రమ దాని అభివృద్ధిఎంతో అవసరము. నౌకారవాణాద్వారా విదేశీమారక ద్రవ్యం సంపాదించుటే కాక, దానిని ఆదా చేయుటకు కూడా మంచి అవకాశమున్నది. అంతర్జాతీయ అశాంతరములు, సమస్యలు తలయెత్తినప్పుడు, యుద్ధ సమయములందు అత్యవసర సరుకుల ఎగుమతి దిగుమతులు నిరాటంకంగా జరుగుటకు నౌకా పరిశ్రమ సంఖ్య పరిశ్రమలలో ఒకటిగా గుర్తింపు పొంద గలిగింది.

ప్రపంచ నౌకా రవాణా రంగంలో భారతదేశం 15వ స్థానాన్ని ఆక్రమించి సమర్థతకు మంచి పేరుగాంచి ఉన్నది. లభ్యాధ్ధి చెందుతున్న దేశముల మొత్తము నౌకా బలములో మనకు 30 శాతము ఉన్నప్పటికీ, ప్రపంచ నౌకా బలంలో మన వంతు కేవలం 1.4 శాతం మాత్రమే. మన దేశ ఎగుమతి దిగుమతులలో 1955–56 నాటికి స్వదేశీ నౌకల ద్వారా జరిగిన రవాణా కేవలం 6.5 శాతం. అనగా మిగిలిన 93.5 శాతం విదేశీ నౌకల ద్వారా జరిగింది. 1970–71 నాటి మన నౌకలు మన విదేశీ వ్యాపారంలో 20 శాతం రవాణా చేయగా, ఇది 1976–77 నాటికి 41 శాతానికి చేరుకున్నప్పటికి, 1980–81కి 32శాతానికి పడిపోయింది. కనీసం 50 శాతం విదేశీ వ్యాపారం స్వదేశీ నౌకల ద్వారా జరగాలని 1947లో నిర్దేశించిన అంచనాలను ఈనాటికి మనం చేరుకోలేకపోవటం చాలా బాధాకరమయిన విషయం.

1982లో భారత నౌకా రవాణా సామర్థ్యం 58 లక్షల టన్నులు ఉండగా ఆరవ పంచవర్ష ప్రణాళికాంతానికి 75 లక్షల టన్నులకు చేర్చాలని నిర్ణయించి, ఇందు కోసం ఆరవ పంచవర్ష ప్రణాళికలో 720 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈనాడు ఈ పరిశ్రమలో మొత్తమునుమారు 2500 కోట్ల రూపాయలు పెట్టుబడి ఉండగా ఏటా 100కోట్ల అదాయాన్ని ఆర్జించుచున్నది. ఇందులో సగం ఆదాయం విదేశీమారకద్రవ్యరూపంలో వస్తుంది.

అంతర్జాతీయ నౌకా పరిశ్రమలో 1975లో ఆర్థిక మాంద్యం ఏర్పడి నప్పటికీ 1980 నాటికి కొంత అభివృద్ధి కనిపించింది. 1975లో వచ్చిన గడ్డు పరిస్థితిని మన నౌకా రంగము ఎంతో సామర్థ్యంతో ఎదుర్కొని ఒక్క నౌకకూడా మూలపడకుండా పని చేసింది. కాని ఈనాడు ఈ పరిశ్రమ అనేక ఒడిదుడుకులకులోనగుచున్నది.

ప్రపంచ విదేశీ వ్యాపారము 1976 నుండి క్రమేపి పడిపోతూ వస్తూంది. దీనిఫలితముగా 1979 నుండి 1982 వరకు నౌకల గిరాకి ప్రతి సంవత్సరం 5 శాతం వంతున తగ్గిపోతూ వస్తుంది. ఇదే కాలంలో ప్రపంచ నౌకా సంఖ్య 20 శాతం పెరిగాయి. ఒక ప్రక్క నౌకల గిరాకి తగ్గుట, మరో ప్రక్క నౌకల సరఫరా పెరుగుట వలన, ఈ పరిశ్రమలో వివిధ దేశాల మధ్య పోటీ తీవ్ర స్థాయికి చేరుకుంది.

ప్రపంచ నౌకలలో 52 శాతం ప్రత్యక్షంగాను, 27 శాతం పరోక్షంగాను వ్యాపార రంగంలో అభివృద్ధి చెందిన దేశాలకు చెందినవి. అందువలన ప్రపంచంలోని సుమారు నాల్గవ వంతు దేశములు, ప్రపంచ నౌకలలోని 79 శాతం నౌకలను తమ ఆధీనమందు ఉంచుకో గలుగుతున్నవి. దీని ప్రభావంవలన ప్రపంచ వ్యాపారములో 60 శాతం వ్యాపారం అభివృద్ధి చెందుతున్న దేశాలలో ముడిపడి ఉన్నప్పటికీ అవి అందులో 10 శాతం కూడా రవాణా చేయలేకపోతున్నవి.

అభివృద్ధి చెందిన దేశంలలోని బహుళార్థక సంస్థలు ప్రపంచమంతా ఉన్న అనేక శాఖలు, ఉప సంస్థల ద్వారా వివిధ రకాల వ్యాపారాలను నిర్వర్తించుటవలన ఆయా సంస్థలు అనుసరించు రవాణా విధానములు, తమ తమ దేశ నౌకలకు మాత్రమే ఉపయోగపడునట్లుగా మలచుకొనుట వలన, అభివృద్ధి చెందుతున్న దేశాల నౌకలు ఎన్నో అవస్థలని ఎదుర్కొనవలసి వస్తుంది.

నౌకా రవాణాలోఅధునాతనమయిన కంటెనరైజేషన్ పద్ధతి వలన సరుకులను ఎత్తుటకు, దించుటకు రవాణా చేయుటకు ఎంతో సౌకర్యంగా ఉండును. అందువలన 1970 నాటికి ప్రపంచ నౌకలలో ఒక శాతం నౌకలకు మాత్రమే ఉన్న ఈ సౌకర్యం 1980 నాటికి 13 శాతానికి చేరుకోగా, ఇందులో 87 శాతం నౌకలు అభివృద్ధి చెందిన దేశాల ఆధీనంలో ఉన్నవి. కంటెనరైజేషన్ చేయుటకు అధికమయిన పెట్టుబడి, రేవులలో అధునాతన సౌకర్యములు అవసరము. అందువలన అటువంటి సౌకర్యములు భారతదేశపు రేవులలో కావలసిన మేరకు లేవు.

(ఇంకా వుంది)

—ఎన్. బలరామిరెడ్డి

కడప జిల్లాలో ఖరీఫ్ పథకం

1983-84ఖరీఫ్ పంట కాలంలో కడప జిల్లాలో వివిధ పంటల క్రింద అధికోత్పత్తి సాధించే ముఖ్యోద్దేశముతో ఖరీఫ్ పథకం తయారు చేయబడింది. పథకంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు వీలుగా రైతులకు ప్రదర్శనంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేసే వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులను ప్రవేశపెట్టేందుకు కృషి జరుగుతుంది.

జిల్లాలో ఖరీఫ్ పంట కాలంలో అధిక దిగుబడి నిచ్చే వరిరకాలు యన్. యల్ ఆర్. 9672 9674, ఐ. ఆర్. 20, పల్గుణ, మసూరి ఐ. ఇ. టి. 1444, 2508 మరియు తెల్ల హంస రకాలు 65వేల హెక్టార్లలోను, అధిక దిగుబడి వంగడాలు సి. యస్. హెచ్ 5 జొన్న రకాలు 32,500 హెక్టార్లలోను, సజ్జరకాలైన బి. కె. 560, 320 రకాలు 22 వేల హెక్టార్లలోను సాగుచేసేందుకు లక్ష్యాలు నిర్ణయించబడినవి. ఈ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోబడును.

అధిక దిగుబడి వంగడాలపంపిణీతో పాటు ఉత్పత్తి లక్ష్యాలు కూడ నిర్ణయించబడినవి. వరి 102వేలటన్నులు ఇతర చిరు దాన్యాలు 25 లక్షల టన్నులు, పప్పుదినుసులు 3 లక్షల టన్నులు, వేరు శనగ 103 లక్షల టన్నులు, ఇతర నూనె గింజలు 3 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించేందుకు లక్ష్యాలు నిర్ణయించబడడమే గాక అవసరమైన విత్తనాలను వ్యవసాయ గిడ్డంగులలో సిద్ధముగావుంచబడింది. ప్రస్తుతం జిల్లాలోని వ్యవసాయ గిడ్డంగులలో ఐ. ఆర్. 20 వరి విత్తనములు 8 టన్నులు ఐ. ఇ. టి. 1444 విత్తనములు 30 టన్నులు, పల్గుణ విత్తనములు 15 టన్నులు, యల్. యన్. ఆర్. 9674 రకాలు 20 టన్నులు పంపిణీకి సిద్ధముగనున్నవి.

హరిజన, గిరిజన మరియు సన్న రైతులను వ్యవసాయంలో అదుకొని ప్రోత్సాహం కల్పించేందుకు వీలుగా సబ్సిడీతో కూడిన పథకాలు అమలు పరుచబడుతవి. ఈ వివిధ పథకాల అమలుకుగాను పథకంలో 11.82 లక్షలు ఖర్చుచేయబడును. సకాలంలో సాధ్యమైనంత ముందుగానే నారు మళ్ళను పెంచి నీరులభ్యమైన వెంటనే నాట్లు వేయడానికి రైతులకు నారు సరఫరా చేసేందుకు వీలుగ సన్న రైతుల పొలాల్లో సామూహిక నారు మళ్ళు పెంచబడును. ఈ పథకం క్రింద రూ. 75 వేలు ఖర్చు చేయబడును. వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాల ఏర్పాటు నిమిత్తం పదివేల రూపాయలు వెచ్చించబడును.

ఖరీదైన సంకరజాతి విత్తనాలు కొనశక్తి లేని సన్నరైతులకు బడుగు వర్గాల వారికి విత్తనం మార్పిడిపథకం క్రింద అధిక దిగుబడి విత్తనాలు సరఫరా చేయబడును. బహుళ ప్రజాదరణ పొందిన ఈ పథకం క్రింద రూ. 4.59 లక్షలు ఖర్చు జరుగుతుంది. హరిజన గిరిజన రైతులకు అర్ధ ఖరీదుకు రసాయనిక ఎరువులు సరఫరా చేసేనిమిత్తం రూ. 32,100లు సన్న రైతులకు వేరుశనగ పంటకు తగిన భాస్వరపుఎరువులు సబ్సిడీపై సరఫరా చేసేందుకు గాను రూ. 58,500లు, అర్ధఖరీదుపై మందులు సరఫరాకు రూ. 2.52 లక్షలు ఖర్చు చేయబడుతుంది. పప్పుదినుసుల ప్రదర్శన క్షేత్రాల ఏర్పాటుకు రు. 2850లు, అర్ధ ఖరీదుతో స్ప్రేయర్లు సరఫరా చేసేందుకు రూ. 86,000లు, మందులు పలవరాకు రు. 22,000 వెచ్చించబడును.

ఇతర పథకాలు

రైతులకు 2168 వేరుశనగ మినికిట్లను ఉచితంగా సరఫరా చేసి ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటుకు కృషి జరుగును. పంట ఋణాల క్రింద సహకార బ్యాంకులు, మరియువాణిజ్య బ్యాంకుల ద్వారా 1387లక్షల ఋణాలు, వ్యవసాయ శాఖద్వారా 35 లక్షల స్వల్ప కాలిక ఋణాలుఇవ్వబడును.

వ్యవసాయరంగంలో ఈ పథకాలు అమలు జరుపుటతో పాటు ఆదునిక పద్ధతులు అనుసరించడానికి తీవ్ర కృషి జరుగుతుంది. తత్ఫలితంగా ఆహారధాన్యాలను పుష్కలంగా ఉత్పత్తి చేసిజిల్లా స్వయంసమృద్ధిని సాధించడం మాత్రమే గాక కరువు కాలంలో వాడకానికి వీలుగ నిల్వ చేసుకోవడంతోపాటు ఇరుగుపొరుగు ప్రాంతాలకు ఎగుమతి చేసే స్థితికి చేరుకుంది.

—జి. గంగిరెడ్డి.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

48 వ సర్గ

సౌత్యం భవ సువిస్రబ్ధా
అనుమానై స్సుఖోదయైః
అహతే పశ్యకాకుత్స్థౌ
స్నేహాదేత ద్బ్రవీమితే 28

అనృతం నోక్తపూర్వంమే
నచవక్ష్యే కదాచన
చారిత్ర సుశీలత్వాత్
ప్రవిష్టాసి మనో మమ 29

ఉత్త అనుమానముతో మనస్సును మలినం చేసుకోకూడదు. ఇంకొక ముఖ్యమైనమాట. నే నింత వరకు అనృతమాడలేదు ఆడను. నువ్వు నీ శౌశీల్యముతో నామనస్సును అక్రమించుకున్నావు తలాటి సంబంధబలముతో ఏకమనస్కులమై ఉన్నాము. ఈ సమయములో ఉన్నది ఉన్నటు చెప్పి నీఅనుమానాన్నీ విదారాన్నీ పోగొట్టడం నాకర్తవ్యం. క్రింద్రికి ఒరిగి ఉన్న రామలక్ష్మణులు ఆకారాలో ఏలాటి వికారం కనిపించలేదు. కనుక నామాట నమ్ము. రాముడుగాని లక్ష్మణుడుగాని మరణించలేదు. స్నేహభావంతో చెప్తున్నాను. కాబట్టి అనుమానానికి అవకాశం ఉండదు. ఉండకూడదు.

నౌపౌ శక్యారణే జేతుం
సేంద్రైరపి సురాసురైః
తదృశం దర్శనం దృష్ట్వా
మయా దా వేదితం తవ 30

అమ్మా జానకీ! ఒక్కమాట. నాతో చెప్పినది చెప్తున్నాను విను. వజ్రపాణి అయిన ముజ్జగాల దొర ఇంద్రుడితో సహా దేవగణం, రాక్షసగణం కూడా ఎత్తివచ్చినా రామలక్ష్మణులను తేరి చూడలేరు. ఇక గెలవడం మాట ఎక్కడ?....పరికించి వారి శరీర లక్షణాలు చూసి చెప్తున్నాను. నీకు తెలియదా? నిదానించి చూడు. ఆ అన్న దమ్ములు అపాయంతిలో లేరు.

[సశేషం]

దినఫలం

24-6-1983 శుక్రవారం

శకనం. 1905. ఆషాఢం-8

★ మేషం : సాధు సజ్జన సాంగత్యం అమరుతుంది. సభావ్యవహారాలలోమీకు శోక్యం ఏర్పడుతుంది. వ్యాపారం అభివృద్ధిదాయకం.

★ వృషభం : పెద్దలవలనగాని, అధికారులవలనగాని, ప్రభుత్వంవలనగాని జరుగవలసిన పనులు ఏవైనా ఉంటే సక్రమంగా నెరవేరుతాయి. గ్రహించండి.

★ మిథునం : లలిత కళా ప్రావీణ్యతగల వారికి గుర్తింపు రాణింపు ఏర్పడుతుంది. అనుకొన్నదానికన్నా ఎక్కువ ఆదాయం లభించేమార్గమున్నది.

★ కర్కాటకం : మీ యోచనలు ఫలిస్తాయి. ఇల్లుకిట్టటం, లేక కొనటం లాంటి వ్యవహారాలు లాభదాయకం. పొరుగూరి నుండి ఉత్తరాలమూలాన అనేక విషయాలు తెలిసికొంటారు.

★ సింహం : దూరబంధువులు ఇంటికి రానున్నారు. రాజకీయంగా జరుగవలసిన పనులుంటే మీకు అనుకూలదాయకంగా నెరవేరుతాయి.

★ కన్య : మీరు విలువగల వస్తువులు కొనుగోలు చేయనున్నారు. వ్యాపారనిమిత్తం చాలమంది ప్రయాణించనున్నారు. విద్యార్థులకు పెంపుగల సమయం.

★ తుల : అధికారుల మూలాన జరుగవలసిన పనులు నెరవేరుతాయి. ప్రజాసమూహంలో పేరు ప్రతిష్ఠలు రాగలవు. న్యాయవాదులకు అనుకూల దినం

★ వృశ్చికం : దైవదర్శనానికి అనుకూలత గలదు. ప్రజాసమూహంలో పేరుప్రతిష్ఠలురాగలవు కళారంగంలో ప్రసిద్ధి యేర్పడుతుంది.

★ ధనుస్సు : ఆదాయంలో అభివృద్ధి. నాల్గువిధాల అనుకూలత, రావలసిన ధనం చేతికి అంది అవసరాలు తీరటం గమనింపదగిన అంశం.

★ మకరం : ఉద్యోగానికి అవకాశమున్నది. సాహితీరంగంలో కోరిన అవకాశాలు లభిస్తాయి విదేశ ప్రయాణంచేసే అవకాశం కొందరపట్ల చెప్పదగిన విషయం.

★ కుంభం: స్థిరాస్తి పెంచటంగాని, యిల్లు కొనుగోలుచేయటగాని, నూతన వస్తువులు వ్యాపారనిమిత్తం కొనటంగాని జరిగేదినం. నూతనాంశాలు గ్రహింపగలరు.

★ మీనం : ఉత్తమఫలదాయకదినం, విద్యావైజ్ఞానిక రంగాలలో మీకు అనుకూలత చెప్పదగియున్నది. వ్యాపారనిమిత్తం చాలమంది ప్రయాణం గావించనున్నారు.

విద్వాన్ కోటనిత్యరంగయ్యశాస్త్రి

లేఖలు

శ్రీశ్రీ యుగాంతం

తెలుగు విప్లవ సాహితీయుగకర్త
మహాప్రస్థానం, విరచిత,
ఖడ్గ సృష్టి రచయిత,
శ్రీరంగం శ్రీనివాస శకాంతం
పీడిత ప్రజల కలం,
కార్మిక ప్రజల గళం మరణం,
అశేష అభిమానుల సాహితీ —
శ్రద్ధాంజలులివి.

కె. బి. ఇ. ఆర్. కుమార్, ఆత్మకూరు.

వెళిపోయావా శ్రీశ్రీ

నిలువెత్తు గుట్టల్ని, మెట్టల్ని
కళాప్రపూర్ణుల్ని చేసిన మా
విశ్వవిద్యాలయాలు హిమాలయోత్తుంగశిఖరంగా నీ చిన
నీయంత ఎత్తు ఎదగక ముందే
వెళిపోయావా శ్రీ శ్రీ!
ఆస్థాన కవీశ్వర పట్టాభిషేకపు
మురికి నీ పాదాలకు అంటకుండా
క్షుద్రులకూ, దరిద్రులకూఅప్పగించి
ప్రజల నాలుకపై, నాట్యం చేస్తూ,
వెళిపోయావా, శ్రీ శ్రీ!

రాంషా.

శ్రీ శ్రీ

కూడు లేక
గూడు లేక
నాడులు కదలి కదలి
ప్రేవులు కనలి కనలి
బలవంతులకు బానిసల్లా
దుర్బల జాతికి ప్రతినిధుల్లా
తాజ్‌మహల్ నిర్మాణానికి
రాళ్ళెత్తిన కూలీలై
ప్రభువెక్కిన పల్లకి
మోసిన బోయీలై
దగా పడిన
నరజాతి కొరకు
బతిహాసపు
చీకటి కోణం చీలుస్తూ
కలం పట్టి
ఆకాశపు దారులంట
అరుచుకు వెళ్ళే
సాహిత్యాన్ని
భూమార్గానికి వంపి
భూకంపం పుట్టించి
ఈ లోకం మీదేనండి
మీ రాజ్యం మీరేలండని
భుజం తట్టి
హడావుడిగా తలవంచుకొని
వెళుతున్నారా మాష్టారూ!
(మీ కవిత - మీకు)

ఈతకోట సుబ్బారావు.

తిరని లోటు

అర్యా, మహాకవి శ్రీశ్రీ గారి ఆకస్మిక మరణం యావత్ కవితా లోకంను విషాద సాగరంలో ముంచినది. ప్రతీ పౌరుడూ అర్థం చేసుకొనే రీతిలో ఆయన వ్రాసిన కవితలు ఉండెడివి. కార్మిక కర్షకుల జీవితంలోని ఒడిదుడుకులు పెట్టుబడిదారీ వ్యవస్థ దౌర్జన్యాలు విప్పిచెప్పే మహాకవి మరణించడం కవితాలోకానికి తిరనిలోటు.

కాంట్రేగుల దుర్గాప్రసాద్‌రావు, కుసుమ హర పాన్ షాపు, అగ్గిమర్రి చెట్టు వీధి, అనకాపల్లి—531 002.

'అ' శోక పది

అరని జ్వాలా
మాయని వెలుగూ
ఆగని రాగం
ఆపని పూపూ
అందని చూపూ
చావని చేవా
అతనివి కావా?
'అ' తనివి తీరాయా?
తెగులు సాహితిలో
చెరగని సిరా శ్రీశ్రీ

ముక్కామల వెంకేశ్వరరావు

బ్రాహ్మణ శబ్దము

అర్యా, తమ దిన పత్రిక యందు "బ్రాహ్మణులను" "తాటిమాలని" వ్రాసి ఒక దిన పత్రిక ప్రకటింపబడినట్లు అందుపై కొందరు అవమానముగా తలంచి పరుపునష్టము దావా వేసినట్లు చదివిన పిమ్మట ఈ లేఖ వ్రాయుచున్నాను.

"బ్రాహ్మణ" శబ్దము కులమునా? మతమునా? లేక బ్రహ్మ విద్యా విషయకమయిన ఒక హోదా? ముందు నిర్ణయింప ప్రార్థన.

మనోన్మణ విశ్వామిత్ర, కేర్. ఎన్. వి. ఎస్. రాజు, ఏలెంటు ఆంధ్ర పత్రిక, తాడికొండ.

సీటు మహిమ

బందుప్రీతితగదని ప్రజానాయకులు బలంగా బల్లలు గుద్ది వాదించారు బలమైన సీటు లభించగానే బందుప్రీతి తగ్గని "దేశ"నాయకులు బలిమిగల పదవులను కట్టబెట్టేరు వారు వీరైనా వీరు వారు కావలెనా? మనవారి మనుగడ మసిగావలెనా? కలలు కల్లలుగానే మిగిలిపోవలెనా? కన్నీటి కడలి కల్లోలము కావలెనా?

కాళిదాసు సుబ్బలక్ష్మి, కేర్.కె.వి. యస్.ప్రసాద్, కందుకూరు-523 105.

అభినందనలు

అర్యా, ఎప్పటి వార్తలను అప్పుడు ప్రచురిస్తూ, మంచి మంచి శీర్షికలను ప్రవేశ పెట్టి ప్రచురించి అందరిని ఆనందింపచేస్తున్న ఆంధ్రపత్రికకు మా అభినందనలు.

పేర్ని పెద్దిరాజు, ఇతరులు, చల్లపల్లి (కృష్ణా)

గ్రంథాలయము

అర్యా, మాముతమండ్రగ్రామములో జగన్నాథపురానికి సరయిన రోడ్ సదుపాయం లేదు.

మావూరి సత్యన్నారాయణ మూర్తి, కేర్ యస్. యు. యమ్. శర్మ, నరసింహ రోడ్, జగన్నాయకపూర్, కాకినాడ — 2.

సూచన

అర్యా, పంచాయితీలమీద కొందరు అధికారులని నియమిస్తే నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. కొన్ని గ్రామాలు బాగుపడగలవు.

అడ్డగర్ల వెంకట రమణమూర్తి, మెయిన్ రోడ్. ఇరగవరం-534 217.

పొరపాటా—మినహాయింపా?

అర్యా, తెలుగుదేశం ప్రభుత్వం వారు తెలుగుని అధికారభాష చేస్తామని ప్రకటించారు. సమాచారశాఖ వారు ప్రకటనలు ఎన్నో ఇచ్చారు. "ప్రగతి పథం" అనే పుస్తకంలో (16)వ అంశం తెలుగు అధికారభాషగా చెయ్యటాన్ని గురించి ఉండాలి కాని భూముల మిగులు పంపకాన్ని గురించి ఉంది. ఇది అచ్చు పొరపాటా? లేక మినహాయింపా?

వావిలాల గోపాలకృష్ణయ్య, సత్తెనపల్లి.

రైల్వేలు ఎవరి సొత్తు

అర్యా, తమ సమస్యల పరిష్కారానికై అకాలీలు 'రైల్‌రోకో'చేయుట సమంజసం కాదు. రైల్వే కేవలం పంజాబు వారి సొత్తుకాదు. యావద్భారత ప్రజల ప్రయాణ సౌకర్యమునకై రైల్వేలు కేంద్ర ప్రభుత్వ అధికారములో కలదు. తమ అతివాద చర్యల ద్వారా పొరుగు రాష్ట్ర ప్రజలకు అసౌకర్యము కలిగించు హక్కు అకాలీలకు లేదు.

కూచిభొట్ల విశ్వనాథశాస్త్రి, 1-16-36. రేలంగి వారి వీధి, నాజర్ పేట తెనాలి — 522 201.

కళ్తీ

అర్యా, ఈ రోజులలో ప్రతి వస్తువులోను "కళ్తీ" ఎక్కువగా జరుగుచున్నది. ప్రజల ఆరోగ్యానికి భంగం కలుగుచున్నది. కొన్ని సందర్భాలలో కళ్తీ జరిగేది ఒక చోట, ఇబ్బందులు పడేది పలువురు. కళ్తీ ఎక్కడ జరుగుచున్నది కనిపెట్టి నిరోధించి, ప్రభుత్వము వారు ప్రజల ఆరోగ్యం కాపాడాలి.

భవిరిశెట్టి చిదంబరరావు, 3-216 బందుమిల్లి రోడ్డు, గుడివాడ.521301.

బండారులంకలో

అర్యా, బండారు లంకలో కిరోసిన్ కొరతగా ఉంది.

బి. శ్రీలక్ష్మి, బి. పరలక్ష్మి, కేర్ అంకం సత్య ప్రసాద్, బండారు లంక - 533 221.

రోడ్ సమస్య

అర్యా, ముమ్మిడివరంతాలూకాలోని చదువుకొను విద్యార్థులు చాలా మంది వున్నారు. కానీ మా వూరికి గ్రంథాలయము లేదు. చదువుకొను విద్యార్థులు తీరిక సమయములో చదువుకొనుటకు రెండు కి. మీ. దూరమున వున్నదుళ్ళ వెళ్ళవలసి వస్తోంది.

షేక్ మీరాఖాన్, మురమండ.

మనవి

కొంత కాలం కింద ఆంధ్ర పత్రిక నిర్వహించిన వనితా లోకం వ్యాసరచనా పోటీలో పాలుగొన్న వారందరికీ కానుకలు పంపే ఏర్పాటులుచేశాము. చిరునామాలు మారటం వలన, ఇతర కారణాలచేత కొందరికి ఇవి చేరటానికి ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది.

పోటీలో పాలుగొన్నవారు తమ చిరునామాలు మారితే మాకు తెలుపుతూ రాయగోరుతున్నాము.

సంపాదకుడు
ఆంధ్రపత్రిక

నాటకం – ప్రజాభిప్రాయం ప్రతిబింబం

[illegible] ఎన్టీఆర్ [illegible] ముఖ్యమంత్రి [illegible] పంపిణీ [illegible] పథకం [illegible] ఆలోచించి [illegible] ఆదుకోవాలి [illegible] ఇవ్వాలి. [illegible] రవీంద్ర [illegible] ఉంది. [illegible] కూడా [illegible] ప్రజలు [illegible] ప్రజల [illegible] ఆదుకోవాలి. [illegible] ప్రజల [illegible] ఆదుకోవాలి. [illegible] ప్రజల [illegible] ఆదుకోవాలి.

హరిజన కుటుంబం దోపిడీ : ఎన్టీఆర్‌ను కలిసినా.....

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూన్ 23:

హరిజన, గిరిజన, బడుగువర్గాలకు రక్షణ కల్పిస్తామని పదేపదే ప్రకటనలు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గానీ, అవే నాగార్జాలనుపనుడ్డాటించిన్నాట్రింలో అధికారం హస్తగతం చేసుకున్న తెలుగు దేశం ప్రభుత్వం గానీ గుంటూరుజిల్లా తాడేపల్లిలో ఒక హరిజన కుటుంబాన్ని పట్టపగలే దోచుకున్న నేరస్తులను పట్టుకొని, ఆ కుటుంబానికి న్యాయం చేకూర్చడంలో ఘోరంగా విఫలమయ్యాయి.

స్థానికపోలీసు అధికారుల అండదండలతో గతఏడాది అక్టోబరులో తమయింటిపై దాడిచేసి, దౌర్జన్యం జరిపి, రూ. 16 వేల ఆస్తిని కాజేసిన గూండాల పేర్లను వెలుపలా, తమకు న్యాయం చేకూర్చవలసిన నేరస్తులు గుంటూరులోని పోలీసు ఉన్నతాధికారులు, హైదరాబాదులో ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతల్ల ఇట్టూ ప్రెస్సులు అరిగేలా ఎన్నిమిది మాసాలుగా తిరుగుతున్నప్పటికీ వారి మొరను ఆలకించే నాథులేగానీ వారికి న్యాయం చేకూర్చే నాథులు కన్పించడం లేదు.

హరిజన కులానికి చెందిన శ్రీ టి. కనకాంజనేయులు రిటైర్డ్ రైల్వే ఉద్యోగి. ఈయన కుటుంబం తాడేపల్లిలో అగ్రకులానికి చెందిన శ్రీ బి ఎస్ జగన్నాథరావు ఇంట్లో 1981 అక్టోబరు సంవత్సరం నుండి అద్దెకు ఉంటున్నారు. ఇంట్లో చేరాక శ్రీ కనకాంజనేయులు హరిజన కులానికి చెందిన వారని తెలియడంతో శ్రీ జగన్నాథరావు, ఆయన కుటుంబ సభ్యులను నానా రకాలా దుర్భాషలాడుతూ, ఇల్లు ఖాళీ చేయమని ఒత్తిడి చేయడం ప్రారంభించాడు.

అంతటితో ఊరుకోక యింటి యజమాని 1982 మార్చిలో విజయవాడ నుండి గుండాలను తీసుకొచ్చి తన కుమారుడు శ్రీ సుగుణాకరను కొట్టించినట్లు శ్రీ కనకాంజనేయులు ఆరోపించారు.

ఈ సంఘటనగూర్చి శ్రీ కనకాంజనేయులు తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రసాదరావుకు ఫిర్యాదు చేశారు, అయితే సబ్ ఇన్‌స్పెక్టర్ తమ యింటి యజమానితో కుమ్మక్కయ్యారని, దానితో సబ్ ఇన్‌స్పెక్టరీ "ఇల్లు ఖాళీ చెయ్యక పోతే మీకు రక్షణ ఇవ్వము అపై మీకు ఏమైనా జరిగితే మేము బాధ్యులంగాదు" అంటూ తనకు చెప్పారని శ్రీ కనకాంజనేయులు చెప్పారు.

ఇది ఇలా ఉండగా అస్పృశ్యతా నిరోధక చట్టం క్రింద శ్రీ కనకాంజనేయులు మంగళగిరి ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేటు కేసు వేశారు. దానితో మెజిస్ట్రేట్ ఎస్. బి. ఆర్. వంపమని తాడేపల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించగా ఆయన 3 నెలలు కాలయాపన చేశారు.

మెజిస్ట్రేట్ పదేపదే తాకీదులు చేశాకనే సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎస్. బి. ఆర్. వంపారు, కాని చార్జిషీటు మాత్రం దాఖలు చేయలేదు.

సబ్‌ఇన్‌స్పెక్టర్ యింటి యజమాని ఏకమై తమను హింసిస్తున్నారని హరిజన కుటుంబ సభ్యులు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డికి, పోలీస్ డైరెక్టర్ జనరల్‌కు ఫిర్యాదుచేస్తూ, తమకు రక్షణ కల్పించ వలసిందిగా కోరారు.

దానితో సబ్‌ఇన్‌స్పెక్టర్ తమపై కక్ష పెంచుకొని, జైలునుండి వచ్చారి అయిన ఒక గూండా స్థానిక గూండాలు కొందరు 1982 అక్టోబర్ 10 వ సాయంత్రం వంద లాది మంది సమక్షంలో తమ యింటి సామాన్లు బయట పారవేయించారని, ఆ సందర్భంలోనే బంగారు వెండి ఆభరణాలు, విలువైన చీరలు రొట్టంగల పెట్టెను గుండాలలో ఒకరు అపహరించారని శ్రీ కనకాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన మూడు నాలుగు వినతి పత్రాలలో ఆరోపించారు,

ఈ దాడి జరిగిన వెంటనే శ్రీ కనకాంజనేయులు మంగళగిరికి మకాం మార్చారు.

అనంతరం శ్రీ కనకాంజనేయులు గుంటూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీ గిరీష్ కుమార్‌కు తన మొరను చెప్పి న్యాయం చేకూర్చమని అర్థించారు. ఈ సంఘటనను గూర్చి విధారణ జరపవలసిందిగా శ్రీ గిరీష్ కుమార్ గుంటూరు డి. ఎస్. పి. (రూరల్) ని ఆదేశించారు.

తాడేపల్లి సబ్ ఇన్‌స్పెక్టరు ప్రోద్బలంతో డి. యస్ పి, అసలు నేరస్థులతో చేతులు కలిపి తన సాక్ష్యాలను వినకుండానే తన రిపోర్టును ఎస్ పి కి ఇచ్చారని శ్రీ కనకాంజనేయులు చెప్పారు.

తమకు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతూ హోంశాఖకార్యదర్శి శ్రీ కైలాకర్ జాన్సన్‌ను, అదనపుడి జి.పి. శ్రీపద్మనాభను కూడా కలిశానని ఆయన చెప్పారు.

అంతేగాక తమ కుటుంబ సభ్యులంతా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును గత నెల 5వ తేదీన ఒక నమస్కారం, 30వ తేదీన మరో నమస్కారం కలిశామని, "అర్జెంటుగా చర్య తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి తమ సిబ్బందికి చెప్పడమే తప్ప ఫలితమేమీ ఇంతవరకూ లేదని శ్రీ కనకాంజనేయులు అపేదనతో అన్నారు.

ఈ అంశంపై సచివాలయంలోని ఫిర్యాదుల విభాగంలో నాలుగుసార్లు ఫిర్యాదు చేశామని అయితే కించిత్ లాభం చేకూరలేదని ఆయన ఫిర్యాదు చేశారు.

"పోలీసు అధికారులు చేయించిన దోపిడీలకు, నేరాలకు శిక్షలేవీ? హంతకులకు రక్షణ ఇచ్చే చట్టం రాష్ట్రంలో నశించిపోయిందా? ఫలానా వాళ్ళు దోపిడీ చేశారని సత్యంగా పేర్లు చెబుతున్నప్పటికీ వాళ్ళతో చేతులు కలిపి దోచిన సొమ్ము ఆచూకీ తెలియకుండా చేసిన పోలీసు అధికారులు ప్రజా భక్షకులు కారా? అని శ్రీ కనకాంజనేయులు ఆవేశంగా ప్రశ్నించారు.

ఈ కేసును రాష్ట్ర సి.బి.డి. క్రైం బ్రాంచికే గాని, లేదా జిల్లా కలెక్టరుకే గాని విచారణ చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

సచివాలయంలోని ఫిర్యాదుల విభాగంలో శ్రీ కనకాంజనేయులు ఇచ్చిన నాల్గవ ఫిర్యాదుతో ప్రభుత్వ ఉప కార్యదర్శి శ్రీ ఎం.వి.ఎస్. ప్రసాద్ ఈ కేసును విచారించి, తీసుకొన్న చర్యను వచ్చే రోజుల్లో తెలపవలసిందిగా క్రైం బ్రాంచి అదనపు ఐజి పి. శ్రీ ఆర్. ప్రభాకరరావును లేఖ వ్రాశారు.

ఈ విచారణ ఎప్పటికి ముగిసి, తమ కుటుంబానికి న్యాయంజరుగుచుందోనని ఆ కుటుంబ సభ్యులు వేచిచూస్తున్నారు.

అకాడమీల భవిష్యత్తు

గోపాలరెడ్డితో చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూన్ 23:

రాష్ట్రంలోని సాంస్కృతిక వ్యవహారాలశాఖ వివిధ అకాడమీల భవిష్యత్తుపై మాజీ గవర్నరు శ్రీ బెజవాడి గోపాలరెడ్డితో సంప్రతింపులు జరిపిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోగలదని తెలుస్తోంది. శ్రీ గోపాలరెడ్డి సాహిత్య అకాడమి అధ్యక్షునిగా గత ఏడాదివరకు ఈ అకాడమీ అధ్యక్షులుగా ఉన్నారు.

అకాడమీలపై శ్రీ నార్ల వెంకటేశ్వరరావు సమర్పించిన వివేదికపై ప్రభుత్వం నిర్ణయం ఏది ఇంతవరకు తీసుకోలేదు. శ్రీ నార్ల వివేదిక బహిర్గతం కాకపోయినప్పటికి దీనిపై తీవ్రమైన విమర్శ వచ్చింది. దీని దృష్ట్యా శ్రీ బెజవాడ గోపాలరెడ్డితో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

శ్రీ గోపాలరెడ్డి యీ సంప్రతింపులకు ఈ నెల 25 వ తేదీన ఇక్కడికి రావలసిందిగా కూడా తెలుస్తోంది.

రాష్ట్ర వ్యాయామ విద్యాబోర్డు రద్దు

హైదరాబాద్, జూన్ 23:

రాష్ట్ర వ్యాయామ విద్యా బోర్డును రద్దుచేసి దాని విధులను క్రీడామండలికి, విద్యాశాఖకు అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. 1975 నవంబరులో ఐదేళ్ల కాలానికి నియమించబడిన ఈబోర్డు గడువు 1980 డిసెంబరులో పూర్తయినా అనంతరం ఈ బోర్డు పనిచేయడమే వివాదంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

రాష్ట్ర మహిళలు, బాలికల విద్యా మండలి పనితీరును సమీక్షించిన అనంతరం రద్దుచేయడంతో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దృష్ట్యా రాష్ట్ర మహిళలు, బాలికల విద్యామండలిని కూడా వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. డాక్టర్ శ్రీమతి డాక్లీనాయ్ మరో 27 మంది సభ్యులుగల ఈ మండలి వెంటనే రద్దవుతుంది.

ప్రకాశరావు రాజీనామాకు డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూన్ 23

తెలుగుదేశం ఎన్నికల విహ్నంతో శాసన సభకు ఎన్నికై తెలుగుదేశంకు వ్యతిరేకంగా కాంగ్రెస్ (ఐ) కి అనుకూలంగా పెద్దపల్లి లోకసభ ఉపఎన్నికలో ప్రచారం చేసిన సంజయ్‌విచార్ మంచ్ నాయకుడు శ్రీ జి. ప్రకాశరావు చిత్తశుద్ధి వుంటే శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని తెలుగు యువత కన్వీనర్ డాక్టర్ డి. వెంకటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు.

లోకసభ ఉపఎన్నికలో తెలుగుదేశం పక్షాన విజయంతో పెద్దపల్లి శాసనసభ నియోజక వర్గం నుండి గత సాధారణ ఎన్నికలలో శ్రీ ప్రకాశరావు తెలుగుదేశం ప్రభంజనంలోనే గెలిచినట్లు తేట తెల్లమయిందని ఆయన అన్నారు. శ్రీ ప్రకాశరావు తెలుగుదేశం గుర్తులతో గెలిచి, ఇప్పుడు "ఎడుదాటి తెప్పకాల్చినట్లు" కృతఘ్నుడుగా మారారని ఆయన విమర్శించారు. శ్రీ ప్రకాశరావుకు తన స్వశక్తిపై నమ్మకం వుంటే తన బాధ్యతగా శాసన సభకు రాజీనామా చేసి తిరిగి పోటీ చేసి గెలవాల్సిందిగా డాక్టర్ రావు సవాల్ చేశారు.

పెద్దపల్లి జాడేపల్లిగూడెం ఉప ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించిన వోటర్లకు ప్రచారంలో సహకరించిన సంజయ్‌మంచ్ వి పి. బి. కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సూర్యాపేట సమితిలో నీటి ఎద్దడి

సూర్యాపేట జూన్ 23:

సూర్యాపేట సమితిలో నీటి ఎద్దడి బాగా ఏర్పడింది. జూన్ ఇరవై యవలవీ దాటినా వర్షాలు పడక పోవటము వల్ల విత్తనాలు వేసుకోలేదు. దాళ్లో నిల్వ దొంకర గృహణలు దాన పడుతున్నారు. ఇక సూర్యాపేట ఎట్టణం సంగతిచెప్పనేం. సూర్యాపేట సమితి గ్రామము అన్నారం గ్రామ సర్పంచు శ్రీ ఓరుగంటి శీతయ్య మండినీటి సమస్యను గూర్చి చెప్పుతూ తన గ్రామములో గల గల ఒకే ఒక బోరింగు చెడిపోయి అది నెలన్నరా సమితి ఆఫీసులో ఎవరికి చెప్పినా యింతవరకూ బోరింగు రిపేరుగూర్చి పట్టించుకో లేదన్నారు. ఒకే ఒక బోరింగు కాకుండా ఇంకా రెండు మూడు బోరింగులు అవసరమన్నారు. (కం)

పత్రికావిలేఖరిపై దౌర్జన్యం

సూర్యాపేట మండలంలో గ్రామ సర్పంచ్ "ఆంధ్రపత్రిక "విలేఖరిపై దౌర్జన్యంగా ప్రవర్తించినట్లు తెలిసింది. గృహనిర్మాణ విషయంలో అవకతవకలను గూర్చి వివరి రాసినందుకు అయనకు కోపం వచ్చింది. (కం)

తెలుగుదేశం ఎమ్మెల్యే తండ్రి హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూన్ 23

కేవలం వేయిరూపాయల కోసం అలేరు నియోజక వర్గం శాసనసభ్యుడు శ్రీ హుతుకుల నర్సిములు (తె. దేశం) తండ్రి నర్సయ్యను (55 సం.) మట్టు మందిచ్చి తలపగులగొట్టి చంపిన సంఘటన తెలియ వచ్చింది. హంతకులలో ఒకరు నర్సయ్య గ్రామంవాడే.

అలేరువద్ద పారెల్లి గ్రామానికి చెందిన దాన్ల బుచ్చయ్య అలియాస్ బిక్షపతి హైదరాబాదు బార్మినార్ చౌరాస్తా దగ్గర ఒక వడ్డీవ్యాపారి వద్ద నగలు కుదవ పెట్టాడు. అదే గ్రామానికి చెందిన అనిశ సభ్యుడు నర్సిములు తండ్రి నర్సయ్య వద్దకు బిక్షపతి వెళ్ళి, తన నగలు వడ్డీ వ్యాపారి నుండి విడిపించి ఇవ్వే, కిస్తీలమీద అప్పు తీరుస్తానని బ్రతిమిలాడాడు. ప్రేమ వాయం చెద్దామనే దాన్ల వద్దకు నర్సయ్య ఈ రిలు 1500 లు అప్పుచేసి, బిక్షపతిలో కలిసి హైదరాబాదు వచ్చాడు.

నర్సయ్య వద్ద డబ్బు దూరగానే బిక్షపతిలో దురాశ పెరిగింది. నర్సయ్యను చంపి, డబ్బు ఎక్కువ పోవడానికి కుట్రపన్నాడు. దీనికి కరాడి మల్లేశ అనే 22 ఏళ్ల ఉన్నరి (తాపీవాడు) సాయం అడిగాడు. బిక్షపతి హైదరాబాదులో బస చేస్తే ఉన్నరి పని చేసినప్పుడు ఏర్పడిన పరిచయం ఆధారంగా ఈ కుట్రలోకి మల్లేశను కూడా లాగాడు.

వీరు ఇరువురిలో ఐదవరాం వగలు ఇప్పుడే చెట్టు విరిచిన కల్లు తాగుదామని నర్సయ్యను రామంతపూర్ తీసుకెళ్ళారు.

ఇంతలో మల్లేశం మందుల దుకాణం నుంచి నిద్రమాత్రలు తెచ్చి, నర్సయ్యకు ఇచ్చి కల్లులో కలిపాడు. మూడు సీసాల కల్లుతాగాక నర్సయ్యకు మత్తు ఎక్కుతుండగా అతన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం టెనిటిక్స్‌లాబ్ పెనుక గల నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లారు. నర్సయ్య గాఢ నిద్రలో వుండిగా, రెండు బండరాళ్ళ ఎత్తి నర్సయ్య తలను చితక గొట్టి అతను నడుం వద్ద డబ్బు దాచుకున్న బోలిని లాక్కొని అక్కడ నుండి వారిద్దరూ లాడ్చ్ పైకి వారు వారిపోయారు.

అర్. ఆర్. లాడ్చ్ వద్ద గల్లీలో వారు డబ్బు పంచుకున్నారు. ఇంతలో హరిజనుడు తాగాడా వద్దాడు. బిక్షపతికి మల్లేశకు రూ 300 ఇచ్చి, మిగతాది తాను తీసుకోబోగా మల్లేశ ఒప్పుకోలేదు. ఇంతగా దాను లాడ్చ ఉద్యోగులు, మరి కొందరు గమనించి వీరు వేటు దొంగలయి వుంటారని అనుమానంతో పోలీస్ కంట్రోల్ రూంకు, ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌కు ఫోన్ చేసి తెలిపారు.

వెంటనే అక్కడి కారులో గస్తీ తిరుగుతున్న పోలీసులు యూనివర్సిటీ పోలీసులు అక్కడికి వెళ్ళి హంతకులను అరెస్టుచేశారు. హంతకులోతిని, రూ 1111 నగదును హంతకుల నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

హంతకులు ఇచ్చిన ఆ మూడో దేరకు సర్వయ్య శవాన్ని తనుగొన్నారు. నగర సెంట్రల్ అదికారులు దర్యాప్తు జరుపుతున్నారు.

శ్రీశైలంలో శివాజీ స్మారక చిహ్నం

